RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 211 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | ఆదివారం, ఫిబ్రవరి, 15, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 211 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Sunday, February,15, 2026 | PAGES : 8 RS : 4 /- |

### క్యాన్సర్ రోగులకు
## భారీ ఊరట
### దేశవ్యాప్తంగా డే కేర్ సెంటర్లు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14:** క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిం ది. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రాలను నెలకొల్పనుం డగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రా లను ప్రారంభించా లని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్ణయంతో కీమోథెరపీ వంటి కీలక చికిత్సలు రోగుల నివాసప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి. క్యాన్సర్ చికిత్స కోసంరోగులు నెలల తరబడి ఎన్నో సార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది.ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలప్రజలుకీమో థెరపీ కోసం నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు ప్రయాణిం చడం శారీరకంగా,ఆర్థికంగా పెనుభారంగా మారుతోంది. ప్రయాణం,బస,ఆహారం, రోజువారీ వేతనం కోల్పోవడం వంటి ఖర్చులు కుటుంబా లను కుం గదీస్తున్నాయి.



### పాతబస్తీలో రాత్రివేళ
## పోలీసుల సోదాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి14,తెలంగాణ దిశ :** భాగ్యనగరంలో శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా చార్మినార్ జోన్ పోలీసులు శనివారం రాత్రి భారీ 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. డీసీపీ కిరణ్ ఖరే స్వయంగా పర్యవేక్షించిన ఈ సోదాల్లో రౌడీ షీటర్ల ఇళ్లను జల్లెడపట్టారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో సుమారు 300 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఏసీపీ పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. చార్మినార్ జోన్ వ్యాప్తంగా ఉన్న దాదాపు 90 మందికి పైగా రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత సోదాలు జరిగాయి. ఈ సోదాల్లో మారణాయుధాలు, గంజాయి, ఇతర నిషిద్ధ పదార్థాల కోసం పోలీసులు ప్రతి మూలనూ గాలించారు. నేర ప్రవృత్తి కలిగిన వారు తమ పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని డీసీపీ కిరణ్ ఖరేహెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే రౌడీ షీటర్లకు రూ. 50,000 నుండి రూ. 1,00,000 వరకు జరిమానాతో పాటు కఠిన కారాగార శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక రోజుతో ముగిసే ప్రక్రియ కాదని, రాబోయే రోజుల్లో మరింత తీవ్రంగా సోదాలు ఉంటాయని హెచ్చరించారు.

### గెలిపించిన సీనియర్ మంత్రులకు
# అభినందనలు
### మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం : సీఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి14,తెలంగాణ దిశ :** తెలంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. వాటిఅభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. మనపట్ల ప్రజలనమ్మకం పెరిగేలా అభివృద్ధి సాగాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంసాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈభేటీలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేయడమే కాకుండా.. నిజామాబాద్,కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్‌పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలపై దిశా నిర్దేశరచేశారు. మంచి ఫలితాలు సాధిం చారని మంత్రులు, సీనియర్ నేతలను అభినందించారు. ఈ సందర్భ ంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండేళ్ల అభివృద్ధి,సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని కల్పించామన్నారు. ప్రజలనమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింతముందుకెళ్లాలన్నారు. సంక్షేమ,అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలనిచెప్పారు. ఫలితాలను బేరీజువేసుకుని మరింతగా పార్టీని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. హంగ్ అసెంబ్లీలుఉన్నచోట వాటినిదక్కించుకునేలా వ్యూహాత్మకంగా కదలాలని అన్నారు. ఇందులో మంత్రులు, పిసిసిచీఫ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా,నిజామాబాద్,కొత్తగూడెంల లో మేయర్ పదవులనుదక్కించు కోవడంపైసీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠందక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కొత్తగూడెంలో స్వతంత్ర అభ్యర్థులు, ఇతరచిన్న పార్టీలమద్దతు కూడగట్టికాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపైమంత్రులను,కార్యకర్తలను అభినందిస్తూ సీఎంరేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గతప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మాప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించింది. మాసంక్షేమ పథకాలు,అభివృద్ధిపై ప్రజలకున్న నమ్మకమేఈవిజయానికి పునాది' అనిరేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కలిసికట్టుగా పనిచేయడం వల్లేఈస్థాయిలోఫలితాలు వచ్చాయని ఆయన కొనియాడారు. ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని,అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు.



### రాజకీయ విరాళాల్లో..
## బీజేపీకి రూ. 3,157 కోట్లు, కాంగ్రెస్‌కు రూ. 298 కోట్లు
### 2024-25లో ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారా బీజేపీకి భారీగా విరాళాలు
### మొత్తం నిధుల్లో 82.52 శాతం వాటాతో బీజేపీకి అగ్రస్థానం


**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 :** 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారా రాజకీయ పార్టీలకు అందిన విరాళాల్లో అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సింహభాగం దక్కించుకుంది. మొత్తం నిధుల్లో ఏకంగా 82.52 శాతం వాటాను కమలం పార్టీయే పొందగా, మిగిలిన పార్టీలు చాలా వెనుకబడ్డాయి. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ విడుదల చేసిన తాజా నివేదిక ఈ సంచలన వివరాలను వెల్లడించింది. ఏడీఆర్ నివేదిక ప్రకారం 2024-25లో ఎలక్టోరల్ ట్రస్టులు వివిధ రాజకీయ పార్టీలకు కలిపి మొత్తం రూ. 3,826.35 కోట్లను పంపిణీ చేశాయి.

### ఆధార్ కార్డు స్వరూపంలో
## భారీ మార్పులు
### యూఐడీఏఐ కొత్త డిజైన్ ప్రతిపాదన




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14:** దేశవ్యాప్తంగా కోట్లాది మంది గుర్తింపు కార్డుగా మారిన ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు రాబోతున్నాయి. ఆధార్ కార్డు ఫోటో కాపీల ద్వారా జరుగుతున్న మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్విని యో గానికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఈ కీలక మార్పు లను ప్రతిపాదించింది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, భౌతిక ఆధార్ కార్డుపై ఇకపై వ్యక్తిగత వివరాలు కనిపించవు. ప్రస్తుతం మనం బ్యాంకు ఖాతా తెరిచేందుకు, సిమ్ కార్డు కొనుగోలు చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఆధార్ కార్డు ఫోటోకాపీలను ఇస్తున్నాం. ఈ కార్డులపై 12 అంకెల ఆధార్ నంబర్‌తో పాటు పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి అత్యంత సున్నితమైన సమాచారం ముద్రించి ఉంటోంది.

# నరవణే పుస్తకం ఎఫెక్ట్...!
### కీలక నిర్ణయం దిశగా కేంద్రం - పుస్తకాల విషయంలో కొత్త నిబంధనపై కేంద్రం చర్చ
### 20 ఏళ్ల కూలింగ్ ఆఫ్ పీరియడ్ నిబంధన తేవాలని భావిస్తున్న కేంద్రం
### రిటైర్ అయ్యాక 20 ఏళ్ళ వరకు సున్నిత అంశాలపై పుస్తకాలు రాయకూడదనే నిబంధన





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 :** మాజీ ఆర్మీచీఫ్ ఎంఎం నరవణె రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే దిశగా ఆలోచన చేస్తోంది. మిలిటరీ అధికారులు, అత్యున్నత పదవుల్లోని వ్యక్తులకు సంబంధించిన పుస్తకాల విషయంలో కేంద్రం కొత్త నిబంధనలు తీసుకురావాలని భావిస్తోంది. ప్రస్తుతం పనిచేస్తున్న, పదవీ విరమణ చేసిన సాయుధ దళాల సిబ్బంది పుస్తకాలు రాయడానికి, ప్రచురించడానికి 20 సంవత్సరాల 'కూలింగ్ ఆఫ్ పీరియడ్' మార్గదర్శకాలను ప్రవేశపెట్టడాన్ని కేంద్రం పరిశీలిస్తోందని తెలుస్తోంది. ఆయా అధికారులు పదవుల నుంచి రిటైర్ అయిన తర్వాత ఇరవై సంవత్సరాల వరకు వారి పుస్తకాలు పబ్లిష్ కాకుండా తప్పనిసరిగా ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రం భావిస్తోందని తెలుస్తోంది. ఇటీవల జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చించారని ఆంగ్ల మీడియాలో వార్తలు వచ్చాయి. సీనియర్ సైనిక అధికారులతో సహా ఉన్నత పదవులు నిర్వహించిన వారు సున్నితమైన అంశాలపై పుస్తకాలు రాయడానికి తప్పనిసరి కూలింగ్ ఆఫ్ పీరియడ్ నిబంధనను తీసుకురావాలని ఎక్కువ మంది మంత్రులు సమర్థించారని తెలుస్తోంది. అయితే ఇది కేబినెట్ అధికారిక అజెండాలో భాగం కాలేదని, సాధారణ చర్చగా సాగిందని పేర్కొన్నారు.

## జగిత్యాలలో విచిత్ర పరిస్థితి
### జీవన్ రెడ్డి, సంజయ్‌ల పోటాపోటీ క్యాంపులు


**హైదరాబాద్,ఫిబ్రవరి14,తెలంగాణ దిశ :** మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి కోసం రెండు పార్టీలు ప్రయత్నాలు చేయటం చూస్తుంటాం. కానీ, జగిత్యాలలో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీకే చెందిన జీవన్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన తమ అభ్యర్థులతో వేర్వేరుగా క్యాంపులు ఏర్పాటు చేశారు. శుక్రవారమే కాంగ్రెస్ బీ ఫాం మీద గెలుపొందిన నేతలు, స్వతంత్రులు, ఎంఐఎం కౌన్సిలర్లతో కలిపి 23 మందితో ఎమ్మెల్యే సంజయ్ క్యాంపునకు బయలు దేరగా.. శనివారం తన వర్గంలోని 14 మంది కౌన్సిలర్లతో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. రెండు వర్గాలు క్యాంపు రాజకీయాలు మొదలు పెట్టడ ంతో జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది.

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త
- గూడె బేల్లూరు - మహబూబ్‌నగర్ నాలుగు లైన్ల రోడ్డు
- 3,175 కోట్ల ఖర్చుతో నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14:** కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే కర్ణాటకలోని గూడె బేల్లూరు-తెలంగాణలోని మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీర రహదారి 167 కింద సుమారు 80 కి.మీ మేర ఈ రోడ్డు నిర్మాణం కానుంది. రాయచూర్, నారాయణపేట, దేవరకద్ర, మహ బూబ్ నగర్ మీదుగా హైదరాబాద్‌కు ఉన్న ఈ కనెక్టివిటీకి ఈ కొత్త నాలుగు లైన్‌ల హైవేను అటాచ్ చేస్తూ నిర్మాణం చేపట్టనున్నారు.దీంతో పాటు హైదరాబాదు పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దమాసియా బిటాడ నర్సాపూర్మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి 4,584 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే గోతి-త్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అప్రిడేషన్ కోసం 3320 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. అలాగే రూ. 2,254 కోట్లతో నోయిడా మెట్రో ఆక్వా లైన్ 11.6 కిమి పొడిగింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా బొటానికల్ గార్డెన్ నుంచి నోయిడా సెక్టార్142 వరకు మెట్రో లైన్ పొడిగింపునకు నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే రూ. లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది.

### మేయర్ పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ
# వదులుకోం..
### సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి14,తెలంగాణ దిశ :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారింది. ఏపార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీపీఐకి బేషరతుగా మద్దతు ప్రకటించడం రాజకీయంగా సంచలనంగా మారింది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ అత్యధిక స్థానాలు గెలుచుకున్న నేపథ్యంలో, తాము మద్దతు ఇస్తామని కేటీఆర్ స్వయంగా ఫోన్ చేసి తెలిపారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు.

మీరు గెలిచారు కాబట్టి మీకు మద్దతు ఇస్తాం అనికేటీఆర్ చెప్పినట్లు ఆయన ధృవీకరించారు. కూనంనేని మాట్లాడుతూ.. మేయర్ పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులు కోబోమన్నారు. ఇది తమకు వచ్చిన గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ఎవరైనామద్దతు ఇస్తే స్వాగతిస్తామని చెప్పారు. ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని, మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌తో పాటు పలువురు ఇండిపెండెంట్లు కూడా మద్దతు ఇస్తామని ముందుకు వచ్చినట్లు తెలిపారు.

# జనం మెచ్చిన జర్నలిస్టు సీఎం అన్న

## ఘనంగా సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్ జన్మదిన వేడుకలు..







**కుషాయిగూడ ఫిబ్రవరి 14,తెలంగాణ దిశ :** సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్(సీఎం) జన్మదిన వేడుకలు శనివారం కుషాయిగూడలోని శ్రీరామ్ బ్రేకర్స్ అండ్ స్వీట్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, జర్నలిస్టులు జన్మదిన వేడుకలకు హాజరై కేకు కట్ చేయించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్, బిఆర్ఎస్ నాయకుడు గంప కృష్ణ గుప్తా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి అంకితభావంతో పనిచేస్తున్న చంద్రమోహన్ సేవలను ప్రశంసించారు. "నిజాయితీ, నిబద్ధత, ప్రజా పక్ష ధోరణి కలగలిపిన జర్నలిజం అంటే మెరుగు చంద్రమోహన్ ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. పలువురు రాజకీయ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సహచర జర్నలిస్టులు, సామాజిక వేత్తలు ఈ వేడుకలకు హాజరై కేకు కట్ చేయించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలుగా విలువలతో కూడిన జర్నలిజాన్ని కొనసాగిస్తూ యువ పాత్రికేయులకు మార్గ దర్శకుడిగా నిలిచిన వ్యక్తి చంద్రమోహన్ గారు. కష్టసుఖాల్లో సహచరులకు అండగా నిలిచే స్వభావం ఆయనది. వార్తలను కేవలం ప్రచురించడం కాదు, సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. కేక్ కటింగ్ అనంతరం అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తన్నీరు శ్రీనివాస్, వాసు, బెలిదే అశోక్,శనిగరం అశోక్, వెంకట్, కీర్తి శ్రీనివాస్, యవాపురం రవి, పటేల్ నరసింహ, ఆంజనేయులు, యాట రాజు, రవి యాదవ్, రియాజ్, వెంకటాపురం రవి, నరసింహ, రామచంద్ర మూర్తి, బాలకృష్ణ గౌడ్, సింగం రాజు, నరేష్, దొమ్మాటి కిరణ్ కుమార్, మోహన్ రెడ్డి, హుస్సేన్, చిత్తారి, విష్ణు మోహన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




# నిజాయితీకి నిదర్శనం..

### - ఉత్తమ జర్నలిజానికి గౌరవం - మూడు దశాబ్దాల నిరంతర సేవకు సీనియర్ జర్నలిస్టు టి. మల్కయ్యకు ఉత్తమ జర్నలిస్టు అవార్డు





**కాప్రా, ఫిబ్రవరి 14, (తెలంగాణ దిశ) :**పాత్రికేయ వృత్తి అనేది కేవలం వార్తల సేకరణ మాత్రమే కాదు.., అది సమాజానికి అద్దం పట్టే బాధ్యత. అలాంటి బాధ్యతను మూడు దశాబ్దాలుగా నిబద్ధతతో, నైతిక విలువలను కాపాడుకుంటూ నిర్వర్తిస్తున్న సీనియర్ జర్నలిస్టు టి. మల్కయ్య ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకోవడం జర్నలిజం రంగానికి గర్వకారణం. ఫిబ్రవరి 14వ తేదీ శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మల్కయ్య స్వీకరించారు. ఈ సందర్భంగా సహచర పాత్రికేయులు, సామాజికవేత్తలు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ప్రజాపక్షం మేడ్చల్ జిల్లా ప్రతినిధిగా మల్కయ్య ఎన్నో సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఇబ్బందులు, ప్రభుత్వ పథకాల అమలు లోపాలు, స్థానిక సమస్యలు వంటి అంశాలను తన కలంతో నిస్సంకోచంగా ప్రజల ముందుకు తెచ్చారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు వచ్చినా నిజాయితీని వదలకుండా పనిచేయడం ఆయన ప్రత్యేకత. జర్నలిజం రంగంలో నైతిక ప్రమాణాలు కాపాడటం కత్తి మీద సామే అయినప్పటికీ, మల్కయ్య గారు వాటిని తమ వృత్తి ధర్మంగా భావించారు. వార్తలలో సమతుల్యత, నిజ నిర్ధారణ, బాధ్యతాయుత వ్యాఖ్యానం వంటి అంశాల్లో ఆయన చూపిన కట్టుదిట్టమైన ధోరణి యువ జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తుంది. పాత్రికేయ వృత్తిని ఆయన కేవలం ఉద్యోగంగా కాకుండా సమాజసేవగా భావించడం విశేషం. సామాన్యుల గొంతుకగా నిలుస్తూ, అన్యాయాలపై గళమెత్తుతూ, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయడం ఆయన జర్నలిజం పయనంలో ప్రధాన లక్షణం. ఈ అవార్డు ఆయన చేసిన కృషికి ప్రతిఫలం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తుందని సహచరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు టి. మల్కయ్యకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# పుల్వామా దాడిలో అమరులైన పారా మిలటరీ జవాన్లకు ఘనంగా నివాళులు

### - రాకంచెర్ల గ్రామ సర్పంచ్, ప్రముఖ సంఘ సేవకులు రాకంచెర్ల పెంటయ్య








**వికారాబాద్,ఫిబ్రవరి 14, (తెలంగాణ దిశ)** :వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని రాకంచెర్లలో పుల్వామా దాడి అమరులైన పారా మిలటరీ జవాన్లకు తెలంగాణ మాజీ పారా మిలటరీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. 2019 ఫిబ్రవరి 14 రోజున పాకిస్తాన్ ఉగ్రవాద ముష్కరుల బాంబు దాడిలో అమరులైన సిఆర్ పిఎఫ్ జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగాబొంరాశి మండల కస్తూర్బా గాంధీ విద్యార్థునుల హైస్కూల్ లో తెలంగాణ మాజీ పారా మిలటరీ సంక్షేమ సంఘం నాయకులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రముఖ మోటివేషన్ స్పీకర్ సేవక్ కుమార్ తో మోటివేషన్ చేయించారు. అదే విధంగా పుల్వామా దాడిలో అమరులైన పారా మిలటరీ జవాన్లకు ఈ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బూర సైదయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యా బుద్ధులు అలవర్చుకుని భవిష్యత్తులో దేశ నిర్మాణంలో వీర వనితలుగా తయారు కావాలని సూచించారు. అనంతరం అమర జవాన్లకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాకంచెర్ల గ్రామ సర్పంచ్, ప్రముఖ సంఘ సేవకులు రాకంచెర్ల పెంటయ్య, అసోసియేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. లింగమయ్య ఎం. గురునాథరెడ్డి, నాయకులు వి. ప్రభుదాస్, వై. యాదిరెడ్డి, బి. గోపాల్ గౌడ్, సి. విక్రమ్, ఎండి. ఖాజా, ఎండి. మక్బూల్, ఎం. సాయిబాబా, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక జ్ఞానమే శాంతికి మార్గం

### - మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్





అల్వాల్, ఫిబ్రవరి 14, (తెలంగాణ దిశ) :ఆధ్యాత్మిక జ్ఞానమే శాంతికి మార్గమని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం బ్రహ్మ కుమారీస్ శివరాత్రి మహోత్సవాలు యాప్రాల్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని పంచుతూ భారత దేశంలో అనేక సంస్థలు ధార్మికంగా కృషి చేస్తున్నాయని అన్నారు.ధ్యానం ద్వారా సమాజంలో శాంతిని పంచేందుకు ప్రపంచ వ్యాప్తంగా బ్రహ్మకుమారీస్ చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పారు. బికె. సునీత, బికె. రాజ్ కుమారీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఫిబ్రవరి 13 నుండి 16 వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. రామేశ్వరం జ్యోతిర్లింగ మహాదర్శనంతో పాటుఈ వేడుకల్లో ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతి రూపాలు, దేవతా స్వరూపాల ప్రదర్శన, రాజయోగ మెడిటేషన్ అనుభూతితో పాటు అనేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

# 11 లక్షల ఉద్యోగాలే లక్ష్యం




హైదరాబాద్ : తెలంగాణను ప్రపంచ ఐటీ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ), ఇమేజ్ 2.0 వంటి నూతన విధానాలను అమలు చేస్తోంది. 2025-26 నాటికి రూ.3.60 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు, 11 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించి, హైదరాబాద్‌ను జీసీసీ హబ్‌గా మార్చనున్నారు. యానిమేషన్, గేమింగ్ రంగాల కోసం ఇమేజ్ 2.0 విధానాన్ని తెస్తూ.. సృజనాత్మక రంగంలో యువతకు ఉపాధి పెంచనున్నారు తెలంగాణను ప్రపంచ ఐటీ రంగంలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది. ముఖ్యంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) పాలసీ, ఇమేజ్ 2.0 విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా భారీగా పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి ఐటీ ఎగుమతులను రూ.3.60 లక్షల కోట్లకు చేర్చడమే కాకుండా.. దాదాపు 11 లక్షల మందికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రపంచ స్థాయి కంపెనీల సీఈఓలతో సమావేశమై హైదరాబాద్‌ను ప్రధాన ఐటీ హబ్‌గా ప్రదర్శించనున్నారు. కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ,డేటా అనలిటిక్స్ వంటి రంగాల్లో పనిచేసే గ్లోబల్ కంపెనీ లను రాష్ట్రానికి తీసుకురావడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం.వినోద, సాంకేతిక రంగాల కలయికతో 'ఇమేజ్ 2.0' పాలసీని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఇది కేవలం సాఫ్ట్‌వేర్ రంగమే కాకుండా యానిమేషన్, గేమింగ్, విజువల్ ఎఫెక్ట్స్ (ఎఈచీ) విభాగాల్లో తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తుంది. దీనివల్ల కళాత్మక నైపుణ్యం ఉన్న యువతకు హై-స్కిల్ ఉద్యోగాలు లభిస్తాయి. మెటావర్స్, డిజిటల్ కంటెంట్ తయారీలో మరిన్ని స్టార్టప్‌లు వచ్చేలా రాయితీలు కల్పించను న్నారు. కొత్త విధానాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పరిశ్రమల నుంచి నేరుగా నిపుణులను కన్సల్టెంట్లుగా నియమిం చుకోవా లని నిర్ణయించింది. ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న నైపుణ్య లోటును భర్తీ చేసేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. అం తర్జాతీయ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపడానికి.. పెట్టుబడి ప్రతిపాదనలను వేగంగా ఆమోదించడానికి ఈ నిపుణుల బృందం పని చేస్తుంది.

# సంపాదకీయం

## సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీకి ఏమైంది..?

వారంలో ఐదు రోజులు పని.. ఐదు అంకెలకు మించిన జీతం.. బోనస్‌లు.. ఇంక్రిమెంట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సౌకర్యాలు.. కంపెనీ మారితే చాలు శాలరీ హైక్ అయ్యేది. కనివిని ఎరుగని రేంజ్ లో కనక వర్షం కురిసేది. ఐటి ఇండస్ట్రీలో పనిచేసే ఎంప్లాయి ల గురించి పై ఉపోద్ఘాతం మాదిరిగానే చెప్పుకునేవారు.. అంతేకాదు ఐటీ పరిశ్రమలో పనిచేసే వారికి అమ్మాయిలను ఇవ్వడానికి చాలామంది పోటీపడేవారు. కోరినంత కట్నం.. తగినంత బంగారం.. కావలసినంత పొలాలు ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న పరిస్థితులు.. ఐటీ సేవలకు తగ్గిన గిరాకీ.. ఫలితంగా ఐటి పరిశ్రమ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. పైగా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. గడచిన మూడు సంవత్సరాలుగా ఐటీ పరిశ్రమలో తొలగింపులు తప్ప కొత్త నియామకాలు లేవు. ప్రాంగణ నియామకాలు లేకపోవడంతో చాలామంది నిరుద్యోగులుగా మిగులుతున్నారు. ఒకవేళ నియామకాల ప్రక్రియ జరిగినప్పటికీ ఉద్యోగాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయి. ఇక కోర్ ఇంజనీరింగ్ కు డిమాండ్ తగ్గడంతో చాలామంది సాఫ్ట్వేర్ వైపుకు వస్తున్నారు. దీంతో కోర్సులు చదివేవారు పెరిగిపోతున్నారు. ఉద్యోగాలు వారికి తగ్గట్టుగా లేకపోవడంతో నిరుద్యోగం పెరిగిపోతుంది. ఉద్యోగాల కల్పనలో అంతరం వల్ల యువతలో నిరాశ కనిపిస్తోంది.మూడు సంవత్సరాలుగా ఐటీ ఇండస్ట్రీ తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఇదే అదునుగా కంపెనీలు కూడా అడ్డగోలుగా ఉద్యోగాలలో కోతలు విధిస్తున్నాయి. దీంతో చాలామంది ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇక మన దేశంలో పేరు పొందిన ఐటీ కంపెనీలు ఉద్యోగాల కోత విధిస్తున్నాయి. తాజాగా టిసిఎస్ కంపెనీ కూడా ఉద్యోగాలలో దారుణమైన కోత విధించింది ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలు తీర్చలేని ఉద్యోగులను మొహమాటం లేకుండా బయటికి పంపించేస్తోంది. సంస్థతో దీర్ఘకాలం అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం రెండు సంవత్సరాల పాటు వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. ఈ ఏడాది జూలై నెలలో దాదాపు 12,000 మందికి ఉద్వాసన పలికింది టీసీఎస్. ఇందులో భాగంగానే వారికి 3 నెలల పాటు నోటీస్ పీరియడ్ ఇస్తోంది. ఆ మూడు నెలలకు కంపెనీ ఉద్యోగులకు వేతనం చెల్లిస్తోంది. దీనికి తోడు అదనంగా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు పరిహారం ప్యాకేజీ కింద వేతనం చెల్లిస్తోంది. ఎనిమిది నెలలకు మించి బెంచ్ పై ఉండే వారికి సింప్లర్ ప్యాకేజీ అమలు చేస్తోంది. వారికి నోటీస్ పీరియడ్లో ఉన్న వేతనాలు మాత్రమే చెల్లిస్తోంది.సంస్థతో 10 నుంచి 15 సంవత్సరాల అనుబంధం ఉన్న వారు తాజా లే ఆఫ్ లో ఉద్యోగం కోల్పోతే.. వారికి ఏడాదిన్నర పాటు వేతనాన్ని చెల్లిస్తోంది. 15 సంవత్సరాలకు మించి సంస్థతో అనుబంధం ఉన్నవారికి గరిష్టంగా రెండు సంవత్సరాలు పాటు వేదనంగా చెల్లిస్తోంది. అవుట్ ప్లేస్మెంట్ సేవలను కూడా అందిస్తోంది. ఒకవేళ మానసిక ఆరోగ్యం బాగోలేకపోయిన వారికి టిసిఎస్ కేర్ ప్రోగ్రాం కింద చికిత్స లేదా తెరపి అందిస్తోంది. ఒకవేళ రిటర్మెంట్ కు దగ్గర పడిన వారికి ముందస్తు పదవి విరమణకూ అవకాశం కల్పిస్తోంది టిసిఎస్. వీరికి వారి అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు వేతనాన్ని పరిహారం ప్యాకేజీ కింద చెల్లిస్తోంది. అంతేకాదు బీమా సౌకర్యాన్ని కూడా కల్పిస్తోంది.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేసే ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం పరిశ్రమను షాక్ కు గురి చేసింది. అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు 15,000 మంది ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ మరింత ఆందోళన కలిగించే విషయం చెప్పింది. రాబోయే రోజుల్లో మరిన్ని లేఆఫ్స్ ఉంటాయని అంచనా వేస్తోంది. దీంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ కారణంగా టెక్ ఇండస్ట్రీలో భారీ మార్పులు వస్తున్నట్లు నాస్కామ్ తెలిపింది. బెంగళూరులో జరిగిన మీటింగ్ లో ప్రస్తుతం ఐటీ ఇండస్ట్రీలో పరిణామాలపై చర్చించింది. వర్క్ జరిగే విధానం పూర్తిగా మారిపోతోందని పేర్కొంది. సంప్రదాయ నైపుణ్యాల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, కంపెనీలు తమ లక్ష్యాలకు అనుగుణంగా అడ్జస్ట్ అవుతున్నట్లు వివరించింది. ఐటీ ఇండస్ట్రీ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సరికొత్త టెక్నాలజీ వైపు వెళ్తోందని నాస్కామ్ ప్రెసిడెంట్ రమేష్ నంబియర్ పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఉద్యోగులను ఎక్కువగా నియమించుకోవడంపై జాబ్ గ్రోత్ ఆధారపడదని తెలిపారు. అయితే ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం పడకుండా ఉండేలా కంపెనీలకు సాయం చేసేందుకు నాస్కామ్ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు.ఐటీ ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో డిమాండ్ పెరుగుతుందని, అయితే కొత్త నైపుణ్యాలు ఉన్నావారికే అవకాశాలు లభిస్తాయని నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వెలమకన్ని తెలిపారు. ముఖ్యంగా ఏఐ నైపుణ్యాలు అవసరం అన్నారు. క్లయింట్లు ప్రతి సంవత్సరం 15 శాతం మెరుగైన ఉత్పాదక కోరుకుంటున్నారని, కంపెనీలు పాత టెక్నాలజీపై పని చేసే ఉద్యోగులను కోరుకోవని చెప్పారు. అయితే ఎంట్రీ లెవెల్ ఉద్యోగులకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. వారికి కొత్త సాంకేతికతపై శిక్షణ ఇస్తే ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఉండదన్నారు.లేఆఫ్స్ కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో ఎక్కుగా మిడ్, హై లెవెల్ ఉద్యోగులే ఉంటున్నారు. ఎంట్రీ లెవెల్ ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం లేదు. జీతాలు ఎక్కువగా ఉండటం, కొత్త నైపుణ్యాలు లేకపోవడంతో కంపెనీలు మిడ్, హై లెవెల్ సిబ్బందిని తొలగించి ఖర్చు తగ్గించుకుంటున్నాయి. ఐటీ ఇండస్ట్రీలోనే కొనసాగాలంటే ఎప్పటికప్పుడు అధునాతన సంకేతికతల్లో నైపుణ్యం పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి..!

ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్ధతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసిబందీగా తీసుకెళ్లింది. అయితే ఈఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది.సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులుకూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికాఅధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరిం పులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్ధతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001-2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్‌ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డారల్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అలలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఉద్యోగులపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇవన్నీ కూడ అమెరికా పెత్తనం కొనసాగించేందుకే అని ప్రపంచం గుర్తిస్తోంది.

# అక్రమార్జనపై ఉద్యోగుల మక్కువ..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ప్రభుత్వ శాఖల్లో అవినీతి వేళ్లానుకుంది. రెవెన్యూ శాఖలో పాసుపుస్తకాలు మొదలుకొని ఇతర అన్ని సేవలకు ఉద్యోగులు, అధికారులు లంచం తీసుకుంటున్నారని ఎంతోమంది బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవలి కాలంలో తెలంగాణ లో దాడులు పెరిగాయి. ఫిర్యాదు రావడమే ఆలస్యం ..ఎసిబి స్పందించి వలవన్నుతోంది. ఎందరో చిక్కుతున్నారు. మరెందరో తప్పించుకుంటు న్నారు. ప్రజల పన్నులతో జీతాలు పొందుతున్న ఉద్యోగులు ప్రజలకు పనులు చేసి పెట్టకుండా లంచాలు మేస్తున్నారు. రెరా అధికారి బాలకృష్ణ మొదలు అనేకమంది పట్టుబడ్డారు. నీటిపారుదల శాఖలో తిమింగలాలు పట్టుబడ్డాయి. వందలకోట్లు అప్పనంగా సంపాదించినా నాయకులు, ఉద్యోగులు అక్రమాస్తులపై మక్కువ వదలడంలేదు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలో ఎక్కడ చూసినా ఎసిబి కేసులు నిత్యం నమోదవుతూనే ఉన్నాయి. రాజకీయ నాయ కులు, అధికారులు బినామీల పేరుతో ఆస్తులు కూడగడుతున్నారు. పాలకులు, ఉన్నతాధికారులు ఈ విషయాలను పెద్దగా పట్టించుకోకపోవడం గమనార్హం. రాజకీయ నాయకులు కూడా ఆస్తుల వివరాలు ప్రకటించాల్సి ఉన్నా కొందరు మాత్రమే వెల్లడిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ నాయకులు వారితోపాటు వారి కుటుంబసభ్యుల ఆస్తుల వివరాలు నామినేషన్ సమయంలో అఫిడవిట్‌లో వివరించాల్సి ఉంటుంది. పలు పార్టీల్లో ఉన్న కొందరు రాజకీయ నేతలు ప్రజాప్ర తినిధులు ఎన్నికైన తర్వాత అక్రమార్జనతో కోట్లకు పడుగలెత్తారు. గుత్తేదారుల నుంచి పర్సంటేజీలు మొదలుకొని ప్రభుత్వ, ఆస్తులను ఆక్రమించుకొనే వరకు మరీ అక్రమ సంపాదనకు తెగబడుతున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి రిజిస్ట్రేషన్‌కు మామూళ్లు వసూలు చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇది నిజమని తెలిసినా వారిని ఎవరూ అడ్డుకోవడం లేదు. నిషేధిత ఆస్తులు సైతం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి కొందరు కోట్లు సంపాదించిన ఉదంతాలు ఉన్నాయి. ఈ





శాఖలో ఉద్యోగుల బదిలీల్లోనూ అక్రమాలకు పాల్పడిన ఉదంతం మనకు తెలిసిందే. నీటిపారుదలశాఖ, రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, నగరపాలకసంస్థ, పురపాలకలు, విద్యుత్‌శాఖ పరిధిలో జరిగే ప్రతి పనుల్లో అధికారులు, ఉన్నతాధికారులు, నేతలకు పర్సెంటీజీ లు అందుతాయనేది బహిరంగ రహస్యమే. పోలీసుశాఖ లో నెలసరి మద్యం మామూళ్లు, కేసుల వ్యవహారాల్లో వసూళ్ల దందా మామూలై పోయిందని బాధితులు వాపోతున్నారు. ఇలా ప్రతిశాఖలోనూ అవినీతి, అక్రమాల పలు పంథాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు, ఉన్నతాధికారులు కోట్లకు కోట్లు సంపాదిస్తున్నారు. అక్రమాస్తులు కూడగడితే శిక్ష తప్పదని కోర్టు మరోమారు రుజువు చేసినా అక్రమార్కులు తమ చేతులు తడపనిదే పనులు చేయడం లేదు. మద్య నిషేధ, అబ్కారీ శాఖలో కానిస్టేబుళ్లు మొదలు కొని ఉన్నతాధికారుల వరకు నెలసరి మామూళ్లు పుచ్చుకుంటున్నారు.అక్రమార్కులు ఎంతటి వారైనా శిక్ష తప్పదని రుజువు చేస్తున్నా ఉద్యోగుల తీరు మారడం లేదు. ఇకపోతే నాయకులు కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడు తున్నారు. ఇలా అక్రమంగా సంపాదించే ప్రతిఒక్కరూ ఆలోచించా ల్సిన తరుణమిది. ఇలా అక్రమాస్తుల కేసుల్లో పట్టుబడిన వారు ప్రతి జిల్లాలోనూ ఉన్నారు. వీరి కేసులు ప్రస్తుతం న్యాయస్థానాల పరిధుల్లో ఉన్నాయి. ప్రసుతం కేసులన్నీ కోర్టు విచారణలో ఉన్నాయి. పలువురు అవినీతి ఉన్నతాధికారుల పైన గతంలోనూ కేసులు నమోదయ్యాయి. అయితే అక్రమాస్తుల సంపాదనకు నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తు న్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విశ్వరూపం దాలుస్తోందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వశాఖలో ఉద్యోగిగా చేరే వ్యక్తి మొదట తన ఆస్తుల వివరాలు ప్రభుత్వానికి తెలియజేయా లి.లేదంటే ఉద్యోగంలో చేరిన తర్వాత వచ్చే మొదటి జనవరి నె లాఖరులోగా తెలియపరచాల్సి ఉంటుంది. లక్షరూపాయ లకుమిం చి విలువ చేసే బంగారు,వాహనం ఇతర చరాస్తులు కొన్నట్ల యితే ఉన్నతాధికారులకు తెలియజేయాలి.

# ఎమ్మెల్యే ముద్దు... ఎంపీ వద్దు..!

శ్రీకాకుళం,తెలంగాణ దిశ :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్రపై చాలా ఆశలు పెట్టుకుంది. అందుకే ఆ పార్టీ సీనియర్లకు ఇప్పుడు పెద్దపీట వేస్తోంది. శాసనమండలిలో వైసీపీ పక్ష నేతగా బొత్స సత్యనారాయ ణకు అవకాశం ఇచ్చింది. ఇక ధర్మాన ప్రసాదరావుకు తాడేపల్లి కార్యాలయ బాధ్యతలతో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే ఇదంతా ఉత్తరాంధ్రలోని ఉమ్మడి మూడు జిల్లాల్లో బలం పెంచుకోవడానికి స్పష్టమవుతోంది. ఉత్తరాంధ్రలో మొత్తం 34 అసెంబ్లీస్థానాలు ఉన్నాయి. ఐదు పార్లమె ంటు స్థానాలు కొనసాగుతున్నాయి. మొన్నటి ఎన్నికల్లో రెండు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానం మాత్రమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వచ్చింది. అయితే 2029 ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకోవాలని భావిస్తోంది ఆ పార్టీ. అయితే అసెంబ్లీ స్థానాలకు పర్వాలేదు కానీ.. పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసేందుకు ఆ పార్టీకిఅభ్యర్థులు దొరకడం లేదు.ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయ నగరం,అరకు, అనకాపల్లి, విశాఖపట్నం పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. అందులో ఒక్క అరకులోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ తనుజారాణి ఉన్నారు. మిగతా చోట్ల కూటమి ఎంపీలే కొనసాగుతున్నారు. శ్రీకాకుళం నుంచి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం నుంచి కలి శెట్టి అప్పలనా యుడు, విశాఖ నుంచి శ్రీ భరత్,అనకాపల్లి నుంచి సీఎం రమేష్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇందులో సీఎం రమేష్ ఒక్కరే బిజెపి నుంచి ఎంపీగా ఉన్నారు. అయితే టిడిపి కూటమి నుంచి సిట్టింగ్ ఎంపీలు మరోసారి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం పోటీ చేసేందుకు నేతలు ముందుకు రావడం లేదు. దీంతో జగన్మోహన్ రెడ్డి ఆ బాధ్యతను బొత్స సత్యనారాయణకు అప్పగించినట్లు ప్రచారం నడుస్తోంది.శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు రామ్మోహన్ నాయుడు వరుసగా మూడుసార్లు ఎంపీ అయ్యారు. బలమైన అభ్యర్థిగా మారారు. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయనను ఢీకొట్టడం అంటే చాలా కష్టం. 2019 ఎన్నికల్లో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానంలో మాత్రం రామ్మోహన్ నాయుడు గెలిచారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలకు గాను ఐదు చోట్ల వైసిపి గెలిచింది. కానీ రామ్మోహన్ నాయుడు మాత్రం గెలిచారు ఎంపీగా. గడిచిన ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసి ఓడిపోయారు పేరాడ తిలక్. 2019లో దువ్వాడ శ్రీనివాస్ పోటీ చేసి ఓడిపోయారు. 2014లో రెడ్డి శాంతి పోటీ చేసి అలానే ఓడిపోయారు. అయితే ఈసారి తమ్మినేని సీతారాం పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. అయితే రామ్మోహన్ నాయుడు కు ధీటైన అభ్యర్థిని రంగంలోకి దించాలని జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేస్తున్నారు. కానీ ఎవరు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ధర్మాన ఫ్యామిలీ నుంచి ఒకరిని బరిలో దించితే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.విజయనగరం ఎంపీగా ప్రస్తుతం కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ పై గెలిచారు. 2029 ఎన్నికల్లో మరోసారి బెల్లాన చంద్రశేఖర్ పోటీ చేస్తానని చెబుతున్నారు. కానీ ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు బొత్స ఝాన్సీ లక్ష్మి ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో ఆమె ఇదే స్థానం నుంచి ఎంపీగా ఉండేవారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖ నుంచి ఆమె పోటీ చేశారు. మరోవైపు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేరు కూడా వినిపిస్తోంది. అయితే ఇక్కడ బొత్స సత్యనారాయణ నిర్ణయం పనిచేయనుంది.విశాఖపట్నం నుంచి మరోసారి పోటీ చేసేందుకు మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఆసక్తి చూపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఆయన అసెంబ్లీకి పోటీ చేశారు. అయితే విశాఖ నుంచి మరోసారి బొత్స ఝాన్సీలక్ష్మి అయితే బాగుంటుందని జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. మరోవైపు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పోటీ చేస్తే బాగుంటుందని వైసీపీ క్యాడర్ అంటుంది. కానీ అమర్నాథ్ మాత్రం తాను పోటీ చేయనని తేల్చి చెబుతున్నారు. తనకు విశాఖ నగరం పరిధిలో ఏదో ఒక అసెంబ్లీ స్థానం టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్నారు.అనకాపల్లి నుంచి గత ఎన్నికల్లో పోటీ చేశారు బూడి ముత్యాల నాయుడు. మాడుగుల నియోజకవర్గం నుంచి గెలిచిన ఆయనను జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్ లోకి తీసుకున్నారు. డిప్యూటీ సీఎం పదవి కూడా ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా సీఎం రమేష్ రంగంలోకి దిగారు. దీంతో జగన్మోహన్ రెడ్డి బూడి ముత్యాల నాయుడు తో పోటీ చేయించారు. కానీ ఆయనకు ఓటమి తప్పలేదు. మరోసారి ఎంపీగా పోటీ చేయాలని జగన్మోహన్ రెడ్డి సూచిస్తున్నారు. కానీ అందుకు ముత్యాల నాయుడు సుముఖంగా లేరు. తిరిగి మాడుగుల అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తానని చూస్తున్నారు. అయితే అరకులో మాత్రం మరోసారి డాక్టర్ తనుజారాణికి అవకాశం ఇవ్వనున్నారు. ఆమె కాకుంటే మాత్రం మాజీ ఎంపీ బొడ్డేటి మాధవికి అవకాశం కల్పిస్తారు. అయితే వైసీపీలో ఉన్న నేతలంతా అసెంబ్లీ వైపు మొగ్గు చూపుతున్నారే కానీ.. పార్లమెంట్ స్థానాలపై మాత్రం ఆసక్తి కనబరచడం లేదు.

# థైరాయిడ్.. జీవక్రియల రారాజు





మనిషి శరీరంలో హార్మోన్లను సమతుల్యం చేయడంలో కీలకపాత్ర పోషించేదే థైరాయిడ్ గ్రంథి. ఇది సక్రమంగా పనిచేయకపోతే హార్మోన్లన్నీ అసమతుల్యంగా మారిపోతాయి. దీంతో శరీర భాగాలు సక్రమంగా పనిచేయవు. దీనివల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. అందువల్ల థైరాయిడ్%ౌ% పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రస్తుతం అధిక రక్తపోటు (బీపీ), డయాబెటిస్ వ్యాధుల్లానే థైరాయిడ్ సమస్య కూడా సాధారణంగా మారిపోయింది. ఈ సమస్యకు కచ్చితమైన కారణాలు లేవు. ఒక్కసారి థైరాయిడ్ సమస్య తలెత్తిందంటే జీవిత కాలం మందులు వాడాల్సిందే. వివిధ అనారోగ్యాలకు దారితీసే థైరాయిడ్ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి ఏటా మే 25న 'ప్రపంచ థైరాయిడ్ దినం'గా పాటిస్తున్నారు. దీన్ని పురస్కరించుకుని థైరాయిడ్ సమస్యలు ఎన్ని రకాలు, అవి రావడానికి కారణాలు, వాటి లక్షణాలు, థైరాయిడ్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, అందుబాటులో ఉన్న చికిత్స విధానాల గురించి తప్పకుండా తెలుసుకోవాలి.

%థైరాయిడ్ గ్రంథి మనిషి శరీర జీవక్రియల్లో కీలకపాత్ర పోషిస్తుంది. మెడ భాగంలో సీతాకోకచిలుక ఆకారంలో ఉండే ఈ గ్రంథి థైరాయిడ్ హార్మోన్లను విడుదల చేస్తుంది. ఇవి మానవ జీవక్రియల్లో%ౌ% అంటే, మనిషి పుట్టిన దగ్గరనుంచి మెదడు అభివృద్ధి, ఎత్తు పెరుగుదల, బాలికల్లో రజస్వల కావడానికి, స్త్రీలలో నెలసరి, గర్భం దాల్చడం వంటి వాటిలో కీలకపాత్ర పోషిస్తాయి. అయితే, థైరాయిడ్ సమస్యలు పురుషులతో పోలిస్తే స్త్రీలలోనే అధికంగా కనిపిస్తాయి. అందువల్లే మహిళలు గర్భధారణకు ముందు తప్పనిసరిగా థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. లేకపోతే తల్లికి థైరాయిడ్ సమస్య ఉంటే పుట్టబోయే బిడ్డలో మెదడు వృద్ధి చెందకపోవచ్చు. సాధారణంగా గర్భం దాల్చిన 11-12 వారాల తర్వాతనే కడుపులో ఉన్న శిశువులో థైరాయిడ్ గ్రంథి ఏర్పడుతుంది. అంటే అప్పటివరకు పిండం అభివృద్ధి తల్లి థైరాయిడ్ గ్రంథిపైనే ఆధారపడి ఉంటుంది. గర్భధారణ సమయంలో తల్లి తీవ్రమైన థైరాయిడ్ సమస్యతో బాధపడుతూ ఉంటే దాని ప్రభావం కడుపులో శిశువు మెదడుపై పడుతుంది. వైద్యులను సంప్రదించాలి థైరాయిడ్ ఉన్న మహిళలు గర్భం దాల్చినప్పుడు వెంటనే ఎండోక్రైనాలజిస్టును సంప్రదించాలి. వాళ్లు సూచించిన ప్రకారం థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి. ఎందుకంటే గర్భం దాల్చిన థైరాయిడ్ బాధిత గర్భిణులకు థైరాయిడ్ డోస్ వారి ఆరోగ్యస్థితి ఆధారంగా మార్చాల్సి ఉంటుంది. అంతేకాకుండా వారిని వైద్యులు సాధారణ గర్భిణుల కంటే జాగ్రత్తగా పర్యవేక్షించాల్సి ఉంటుంది.

థైరాయిడ్ లోపంతో అనారోగ్య సమస్యలు: ఎదుగుదల లోపిస్తుంది. బాలికలు రజస్వల కాకపోవడం. పిల్లలు ఎత్తు పెరగకపోవడం. గర్భధారణలో అవరోధాలు.

థైరాయిడ్‌లో రకాలు: ప్రధానంగా థైరాయిడ్‌లో మూడు రకాల రుగ్మతలు ఉంటాయి. 1. హైపో థైరాయిడ్, 2. హైపర్ థైరాయిడ్, 3. థైరాయిడ్ క్యాన్సర్. థైరాయిడ్ సమస్యను సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే రుగ్మతను నియంత్రణలో ఉంచవచ్చు. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఎలాంటి పథ్యం అవసరం ఉండదు. ఎలాంటి ఆహార నియమాలు పాటించాల్సిన పనిలేదు. అన్నిరకాల ఆహార పదార్థాలు తీసుకోవచ్చు.

1. హైపో థైరాయిడ్: థైరాయిడ్ గ్రంథి నుంచి వెలువడే హార్మోన్ల స్థాయిలు రక్తంలో సాధారణం కంటే తక్కువగా ఉండే పరిస్థితి హైపో థైరాయిడ్ లేదా లో థైరాయిడ్. ఈ సమస్యను రక్త పరీక్ష ద్వారా నిర్ధారిస్తారు.

లక్షణాలు: బరువు పెరగడం. నీరసంగా, డల్‌గా ఉండటం. వెంట్రుకలు రాలిపోవడం. మహిళల్లో నెలసరి సక్రమంగా రాకపోవడం. గర్భధారణ సమస్యలు. మెడ దగ్గర వాపు. పిల్లల్లో హైపో థైరాయిడ్ లక్షణాలుఎదుగుదల లేకపోవడం. మెదడులో పరిపక్వత రాకపోవడం. బాలికల్లో రజస్వల సమస్య.


2. హైపర్ థైరాయిడ్: రక్తంలో ఉండాల్సిన మోతాదు కంటే ఎక్కువ స్థాయిలో థైరాయిడ్ హార్మోన్లు ఉండటమే హైపర్ థైరాయిడ్. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే శరీరంలో జీవక్రియలు దెబ్బతిని తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

లక్షణాలు: బరువు పెరిగిపోవడం. ఊబకాయం రావడం.గుండెలో దడ. గుండె వేగంగా కొట్టుకోవడం. ఎక్కువగా ఆకలి వేయడం. కాళ్లు చేతులు వణకడం. వెంట్రుకలు రాలిపోవడం. స్త్రీలలో నెలసరి సమస్యలు. గర్భధారణ సమస్యలు. అలసట. నీళ్ల విరేచనాలు. సరిగ్గా నిద్ర పట్టదు.

ప్రధాన కారణాలు: ఆటో ఇమ్యూనిటీ అనేది సర్వసాధారణ కారణంగా చెప్పవచ్చు. అంటే మన శరీరం మన కణజాలానికి వ్యతిరేకంగా యాంటిబాడీస్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరు దెబ్బతింటుంది. దానినుంచి విడుదలయ్యే హార్మోన్లలో వ్యత్యాసాలు ఏర్పడతాయి. వీటివల్ల హైపో లేదా హైపర్ థైరాయిడ్ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలుంటాయి. అయితే ఈ ఆటో ఇమ్యూనిటీ సమస్య వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం ఉంటుంది. అదికాకుండా ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా థైరాయిడ్ వచ్చే అవకాశాలు ఉంటాయి. శరీరంలో అయోడిన్ స్థాయిలు తగ్గితే కూడా థైరాయిడ్ సమస్య ఏర్పడుతుంది. థైరాయిడ్ సమస్యలకు వయసుతో సంబంధం లేదు. ఏ వయసు వారికైనా రావచ్చు. కడుపులో ఉన్నప్పుడు శిశువుకు థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పరిపక్వత చెందకపోతే ఆ శిశువుకు పుట్టుకతోనే థైరాయిడ్ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. నవజాత శిశువుల్లో థైరాయిడ్ లక్షణాలు కనిపించవు. కాబట్టి, పుట్టిన వెంటనే శిశువుకు కచ్చితంగా థైరాయిడ్ పరీక్షలు కూడా చేస్తారు.

నిర్ధారణ పద్ధతులు: థైరాయిడ్ సమస్యను రక్తపరీక్షల ద్వారా నిర్ధారిస్తారు. సాధారణంగా థైరాయిడ్ హార్మోన్లను టీ3, టీ4, టీఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్)గా పిలుస్తారు. థైరాయిడ్ టెస్టులు చేసినప్పుడు టీ3, టీ4, టీఎస్‌హెచ్ విలువల ఆధారంగానే రోగికి ఏరకమైన థైరాయిడ్ ఉందో నిర్ధారిస్తారు. టీ3, టీ4 తక్కువగా ఉండి, టీఎస్‌హెచ్ ఎక్కువగా ఉంటే వారికి లో థైరాయిడ్ లేదా హైపో థైరాయిడ్ ఉన్నట్టుగా నిర్ధారిస్తారు. అదే హైపర్ థైరాయిడ్ రోగుల్లో అయితే టీ3, టీ4 ఎక్కువగా ఉండి, టీఎస్‌హెచ్ తక్కువగా ఉంటుంది. థైరాయిడ్ గ్రంథిలో వాపు ఉంటే అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా నిర్ధారిస్తారు.

చికిత్సా విధానం: థైరాయిడ్ స్థాయిలు, వాటికి సంబంధించిన యాంటిబాడీస్ ఆధారంగా చికిత్స చేయాల్సి ఉంటుంది. సాధారణంగా థైరాయిడ్ లక్షణాలు ఉండి, టీఎస్‌హెచ్ స్థాయిలు ఎక్కువగా ఉంటే వెంటనే చికిత్స మొదలుపెట్టాలి. ఒక్కసారి థైరాయిడ్ చికిత్స ప్రారంభిస్తే ఇక జీవితాంతం తీసుకోవాల్సి ఉంటుంది. హైపో థైరాయిడ్, హైపర్ థైరాయిడ్ రోగులకు చికిత్సా విధానం వేర్వేరుగా ఉంటుంది. లో థైరాయిడ్ రోగులకు 'థైరాక్సిన్' అనే థైరాయిడ్ హార్మోన్ మాత్రలు ఇస్తారు. రోగి రక్తంలోని థైరాయిడ్ విలువల ఆధారంగా మాత్రల డోసు సూచిస్తారు. ఇక హైపర్ థైరాయిడ్ రోగులకు మూడు రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి థైరాయిడ్ మాత్రలు ఇవ్వడం. రెండోది 'రేడియో అయోడిన్ అబ్లేషన్' ఇస్తారు. ఇది చుక్కల మందు రూపంలో ఉంటుంది. ఈ మందు వేయడం వల్ల అధిక పరిమాణంలో ఉన్న థైరాయిడ్ హార్మోన్లు సాధారణ స్థాయికి వస్తాయి. థైరాయిడ్ గ్రంథిలో వాపు వచ్చి పరిమాణం పెరిగినప్పుడు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. అయితే గ్రంథి పరిమాణం పెద్దగా ఉన్న ప్రతి ఒక్కరికీ సర్జరీ అవసరం ఉండదు. కొంతమందికి మాత్రమే కొన్ని సందర్భాలలో శస్త్రచికిత్స అవసరమవుతుంది.




## సప్లిమెంట్లు.. సపరేటు!

ఈ మధ్యకాలంలో చాలామంది 'సప్లిమెంట్లు' తీసుకుంటున్నారు. ఆహారంతో శరీరానికి తగినన్ని పోషకాలు అందక.. మాత్రలను ఆశ్రయిస్తున్నారు. అయితే, మహిళల వయసును బట్టి.. పోషకాల అవసరాలు వేరు వేరుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. టీనేజర్లతో పోలిస్తే.. మెనోపాజ్‌కు చేరిన మహిళల శరీర తత్వం వేరుగా ఉంటుందని అంటున్నారు. కాబట్టి, సప్లిమెంట్లు కూడా సపరేటుగా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. టీనేజీ అమ్మాయిలకు ఐరన్, కాల్షియం ఎక్కువ అవసరం. నెలసరి సమయంలో వీరు రక్తం ఎక్కువగా కోల్పోతారు. కాబట్టి, ఐరన్.. రక్తహీనతను తగ్గిస్తుంది. అదే సమయంలో కాల్షియం.. ఎముకల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

పెళ్లయిన మహిళలకు ఫోలిక్ యాసిడ్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ డి చాలా అవసరం. ముఖ్యంగా.. గర్భధారణ కోసం న్యూరల్ ట్యూబ్ లోపాల నివారణకు ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా తీసుకోవాలి. ఇక హార్మోన్ల సమతుల్యతకు ఒమేగా-3 సహాయపడుతుంది. కాల్షియం శోషణకు విటమిన్ డి.. సహకరిస్తుంది. రోగ నిరోధక శక్తిని బలపరుస్తుంది. గర్భధారణ సమయంలో ఐరన్, డీహెచ్‌ఏ,

ఫోలిక్ యాసిడ్‌తోపాటు అయోడిన్‌తో కూడిన ప్రీనేటల్ మల్టీవిటమిన్లను తీసుకోవడం మంచిది. ఇవి గర్భస్థ శిశువులో మెదడు పెరుగుదలకు తోడ్పడతాయి. ప్రసవ సమస్యలను నివారించడంలో సాయపడతా యి.పెరిమెనోపాజ్, మెనోపాజ్ దశలో ఉన్న మహిళల్లో ఎముకల సాంద్రత తగ్గడం, మానసిక స్థితిలో మార్పులు రావడం, అలసట పెరగడం వంటి సమస్యలు చుట్టుముడతాయి. ఇలాంటి సమయంలో విటమిన్ బి, డి, కాల్షియం, మెగ్నీషియం చాలా అవసరం.ఇక వృద్ధులు విటమిన్ బి12, డి3తోపాటు కాల్షియం సప్లిమెంట్లు తీసుకోవాలి. ఇవి బోలు ఎముకల వ్యాధిని ఎదుర్కోవడంలో సాయపడతాయి. నాడీవ్యవస్థ ఆరోగ్యానికి హామీ ఇస్తాయి.

# కాలేయాన్ని కాపాడుకుందాం



మానవ శరీరంలో ఒక ముఖ్యమైన అవయవం కాలేయం (లివర్). శరీరం లోపలి అవయవాల్లో ఇదే అతి పెద్దది. ఒకరకంగా దీన్ని అవిశ్రాంత కర్మాగారంతో పోల్చుకోవచ్చు. నిరంతరం ఒకే సమయంలో ఎన్నెన్నో పనులను నిర్వహిస్తుంటుంది. కణజాలాలు, కండరాలు పనిచేయటానికి అవసరమైన శక్తిని అందించే గ్లూకోజు మోతాదులు నియంత్రణలో ఉండటంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. రక్తంలో గ్లూకోజు ఎక్కువగా ఉన్నప్పుడు దాన్ని గ్రహించి, తనలో దాచుకుంటుంది. ఎప్పుడైనా గ్లూకోజు మోతాదులు పడిపోయినప్పుడు వెంటనే విడుదల చేస్తుంది. మనం ఆహారం ద్వారా తీసుకున్న కొవ్వు పదార్థాలు జీర్ణం కావటంలోనూ పాలు పంచుకుంటుంది. ఇదొక గ్రంథి కూడా. ఇది స్పాంజిలా, చీలిక ఆకారంలో, ఎరుపు-గోధుమ రంగులో, ఫుట్‌బాల్ పరిమాణంలో ఉంటుంది. ఎత్తు, బరువు ఆధారంగా పరిమాణం మారుతూ వుంటుంది. శరీరంలోని ఇతర భాగాలకు అవసరమైన ప్రోటీన్లు, హార్మోన్లను తయారు చేస్తుంది. ఒక వ్యక్తిలో సగటున మూడు పౌండ్ల బరువు ఉండే కాలేయం అతిపెద్ద అంతర్గత అవయవం. సాధారణ పరిస్థితుల్లో, కాలేయం శరీరం యొక్క కుడి వైపున, పక్కటెముకల కింద ఉంటుంది. సిటస్ ఇన్వర్సస్ అనే స్థితిలో, కాలేయం ఎడమ వైపున ఉంటుంది.

ఒత్తిడి, ఇతరత్రా కారణాలతో కాలేయ వ్యాధులు వ్యాపిస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏటేటా సుమారు 20 లక్షల మంది కాలేయ వ్యాధితో మరణిస్తున్నారంటే పరిస్థితిని ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

దాదాపు సగం సిర్రోసిస్ సమస్యల కారణంగానూ, ఇంకో సగం వైరల్ హెపటైటిస్, హెపాటోసెల్యులర్ కార్సినోమా కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయి. ఎక్కువగా ఊబకాయం, మందులు, వైరల్ ఇన్ఫెక్షన్లు, అధికంగా ఆల్కహాల్ తీసుకోవటం, జన్యుపరమైన రుగ్మతలు, అధికంగా మద్యం సేవించటం వంటివి కాలేయాన్ని దెబ్బతీస్తాయి. కాలేయ వాపు, దెబ్బతినటంతో మచ్చకణజాలం ఏర్పడటానికి కారణమవుతుంది.

**నిర్ధారించే పరీక్షలు ఇవీ:** కాలేయ జబ్బును గుర్తించటానికి లివర్ ఫంక్షన్ పరీక్షలు ఉపయోగపడతాయి. అయితే ఫ్యాటీ లివర్ వీటిల్లో అంతగా బయటపడదు. పరీక్ష ఫలితాలు అన్నీ నార్మల్‌గా ఉన్నా కూడా లోపల కాలేయం దెబ్బతిని ఉండొచ్చు.

అల్ట్రాసౌండ్ పరీక్షలోనైతే బాగా బయటపడుతుంది. ఇందులో లివర్ బాగా మెరుస్తున్నట్టుగా, తెల్లగా కనిపిస్తుంది. దీని ద్వారా సమస్యను తేలికగా, స్పష్టంగా, ఖచ్చితంగా గుర్తించొచ్చు. ఎలాస్టోస్కాన్ పరీక్షలో కాలేయం ఎంతవరకు దెబ్బతిన్నది? ఎంతవరకు గట్టిపడింది? అనేవీ తెలుస్తాయి. అవసరమైతే సీటీ, ఎమ్మారై స్కాన్ పరీక్షలు చేయాల్సి ఉంటుంది. తొలిదశలోనే గుర్తిస్తే మందులు, జీవనశైలి మార్పులతోనే జబ్బు నయమయ్యే అవకాశముంది.

**అధునాతన చికిత్సా పద్ధతులు:** కాలేయ జబ్బుకు సమగ్రమైన చికిత్స చాలా ముఖ్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడిచే ఆసుపత్రులు, క్లినిక్‌లలో మెరుగైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. మంగళగిరిలోని ఎయిమ్స్‌లో కూడా అధునాతన శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవా ట్రస్ట్ (ఆరోగ్యశ్రీ) ద్వారా కాలేయ వ్యాధి గ్రస్తులకు చికిత్సలు అందుబాటులోనే ఉంటున్నాయి. అందు వల్ల కాలేయ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో అధునాతనమైన చికిత్సలు, పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.

కాలేయం గట్టిపడినవారికి మార్పిడి అవసరపడొచ్చు. కాలేయంలో ప్రధాన రక్తనాళం మూసుకుపోయినవారికి మరింత జాగ్రత్తగా కాలేయ మార్పిడి చేయాల్సి ఉంటుంది. కాలేయ క్యాన్సర్ గలవారికి కొంత భాగం తొలగించాల్సి రావొచ్చు. క్యాన్సర్ తొలిదశలో ఉంటే చికిత్సతోనే ఫలితం కనిపించొచ్చు. మెటబాలిక్ జబ్బు గలవారికి మందులతోనే నయం కావొచ్చు.

**అనేక రకాల జబ్బులు:** కాలేయ జబ్బు అని ఒకే పేరుతో పిలుచుకున్నా ఇందులో చాలా రకాలున్నాయి. వీటిల్లో ప్రధానమైనవి కాలేయానికి కొవ్వు పట్టటం (ఫ్యాటీ లివర్).. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి ఇన్‌ఫెక్షన్లు.. విల్సన్స్ డిసీజ్ వంటి జీవక్రియల సమస్యలు. సుమారు 80 శాతం కాలేయ జబ్బుకు ఇవే కారణం. వీటికి తోడు క్యాన్సర్. ఇవన్నీ కాలేయాన్ని నిర్వీర్యం చేసేవే. వీటికి రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి.

**కాలేయ మార్పిడి:** కిడ్నీ విఫలమైతే డయాలిసిస్‌తో రక్తాన్ని శుద్ధి చేసుకునే వీలుంది. కానీ కాలేయం పూర్తిగా విఫలమైతే ఎలాంటి ప్రత్యామ్నాయమూ లేదు. కాలేయ మార్పిడి ఒక్కటే శరణ్యం. ఇది ప్రాణాలు కాపాడే చికిత్స. దీన్ని చేయించుకున్నవారిలో 85-90 శాతం యథావిధిగా పనులు, ఉద్యోగాలు చేసుకోవటం గమనిస్తున్నాం. శస్త్రచికిత్స ఖరీదైనది కావటమే సమస్య. కానీ జబ్బు తీవ్రమై మాటిమాటికీ ఆసుపత్రిలో చేరి, చికిత్స తీసుకోవటంతో పోలిస్తే ఇదంత ఎక్కువేమీ కాదనే చెప్పుకోవచ్చు. పైగా ప్రాణాలనూ కాపాడుకోవచ్చు. ప్రస్తుతం చాలావరకు సన్నిహిత కుటుంబ సభ్యులు, బంధువుల వంటి సజీవ దాతల నుంచే కాలేయాన్ని తీసుకొని, మార్పిడి చేస్తున్నారు. శస్త్రచికిత్స అనంతరం దాతలైనా, గ్రహీతలైనా నాలుగు వారాల్లోనే తిరిగి మామూలు స్థితికి చేరుకుంటారు. కాలేయం తిరిగి త్వరగానే వద్ధి చెందుతుంది. సగం వరకు కత్తిరించినా రెండు నెలల్లోనే దాదాపుగా యథాస్థితికి చేరుకుంటుంది. కాబట్టి కాలేయ మార్పిడి, అవయవ దానం గురించి భయపడాల్సిన పనిలేదు.

**సిర్రోసిస్ సంకేతాలు ఇవే..:** ఆకలి కోల్పోవడం, బరువు తగ్గడం, బలహీనత, కామెర్లు, దురద, ఎగువ జీర్ణశయాంతర రక్తస్రావం సంకేతాలు, పొత్తికడుపులో వాపు (అస్సైట్స్). ఉదరంలోని అవయవాల చుట్టూ ద్రవం పేరుకుపోతుంది), మూడ్ మార్పులు, గందరగోళం, అసాధారణ నిద్ర విధానాలు, కండరాల తిమ్మిరి, ఇది తీవ్రంగా ఉంటుంది, క్రమరహిత రుతు రక్తస్రావం, వంధ్యత్వం, మగవారిలో రొమ్ము అభివృద్ధి, స్పైడర్ సిరలు.. **చికిత్సలు ఎలా చేస్తారంటే..:** అసిటిస్ (కడుపు వాపు)అసిటిస్ చికిత్సకు, డాక్టర్స్ డైయూరిటిక్స్ అని పిలిచే మందులను సూచిస్తారు, ఇది శరీరం అదనపు ద్రవాన్ని విసర్జించడానికి సహాయపడుతుంది. ఈ పరిస్థితి ఉన్న వ్యక్తులు వారు వినియోగించే సోడియం మొత్తాన్ని తగ్గించాలని కూడా వారు సిఫార్సు చేస్తారు. విపరీతమైన సందర్భాల్లో యుఎస్‌జి పారాసెంటెసిస్ అనే సాంకేతికతను ఉపయోగించి ఉదరం నుండి ద్రవాన్ని తీసేస్తారు. కొన్ని సందర్భాల్లో ట్రాన్స్‌జుగ్యులర్ ఇంట్రాహెపాటిక్ పోర్టోసిస్టమిక్ షంట్ (టిప్స్) అంటే కాలేయంలో ఒక స్టెంట్‌ను ఉంచడం ద్వారా రక్తం కాలేయాన్ని దాటవేయడానికి అనుమతిస్తుంది, ఇది కాలేయంలో మచ్చల కారణంగా ఏర్పడే ఒత్తిడిని కొంతవరకు తగ్గిస్తుంది.

## జిడ్డును అడ్డుకోండి!



కొందరి చర్మం.. జిడ్డుగా ఉంటుంది. సెబమ్ గ్రంథులు అధికంగా నూనెలను ఉత్పత్తి చేయడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. ఇంకొందరిలో జన్యుపరంగా ఉంటే, మరికొందరిలో హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి.. ఇలా రకరకాల కారణాలతో 'జిడ్డు చర్మం' ఇబ్బంది పెడుతుంది. ఇక వేసవిలోనైతే చెమటతో కలిసి.. మరింత అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా.. 'జిడ్డు చర్మం' సమస్యలకు ఇట్టే చెక్ పెట్టొచ్చని అంటున్నారు సౌందర్య నిపుణులు. వేసవిలో చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం ముఖ్యం. ఇందుకోసం రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగాలి. ఫలితంగా శరీరంలోని విష పదార్థాలు బయటికి పోవడంతోపాటు జిడ్డు కూడా తగ్గుతుంది. జిడ్డు చర్మం ఉన్నవారు ఆహారం విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. నూనెలో వేయించిన పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్, పాల ఉత్పత్తులను తగ్గించాలి. తాజా పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. ఇవి చర్మంలో నూనెల ఉత్పత్తిని నియంత్రించడంలో సాయపడతాయి.

చర్మం జిడ్డుగానే ఉంటుంది కాబట్టి వేసవిలో మాయిశ్చరైజర్స్, సన్‌స్క్రీన్ లోషన్స్ వాడాల్సిన అవసరం లేదని అనుకుంటే.. పొరపాటే! కాలానికి అనుగుణంగా ఉత్పత్తులను ఎంచుకోవాల్సిందే! అప్పుడే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జిడ్డు చర్మం ఉన్నవారు ఆయిల్-ఫ్రీ, వాటర్ బేస్డ్ మాయిశ్చరైజర్స్‌ను వాడాలి. ఎస్పీఎఫ్ 30, అంతకంటే ఎక్కువ ఉన్న సన్‌స్క్రీన్ లోషన్.. వీరికి మంచి ఎంపిక. ఇవి చర్మాన్ని రక్షిస్తూనే.. జిడ్డును అదుపులో ఉంచుతాయి. వారానికి ఒకసారైనా ముల్తానీ మట్టి, బెంటోనైట్ క్లే మాస్క్‌ను వాడాలి. ఇవి అదనపు జిడ్డును తగ్గించడంతోపాటు చర్మాన్ని శుద్ధి చేస్తాయి. ఎండకాలంలో ఎక్కువగా మేకప్ వేసుకోకపోవడమే మంచిది. అవసరం అనుకుంటే.. తక్కువగా, నాన్-ఆయిలీ ఉత్పత్తులనే ఎంచుకోవాలి. ఈ చిట్కాలను పాటిస్తే.. జిడ్డు చర్మం సమస్యను గణనీయంగా తగ్గించవచ్చు. ఎండకాలంలోనూ అందంగా మెరిసిపోవచ్చు.

# అమెరికా అసలు లక్ష్యం చమురు నిక్షేపాలు..!




లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. కారకాస్‌పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. ఏ న్యాయశాస్త్రంలోనూ ఒక దేశాన్ని మరో దేశం నడిపించటం గురించి మనకు కనపడదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను బెదిరించాడు. ఆర్థిక, రాజకీయ "సంస్కరణలు" చేపట్టాలని, అందుకు వెనిజులా పూర్తిగా సహకరిస్తుందంటూ విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ట్రంప్ ఆదేశించాడు. ఒక పెద్ద బృందం అక్కడికి వెళ్లనుందని సలహాదారు స్టీఫెన్ మిలర్ చెప్పాడు. దీనంతటిఅసలు ఉద్దేశం వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. ప్రపంచ ప్రజాస్వామ్యానికి మాతృమూర్తి వంటిది భారత్ అనిచెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీఈ దుర్మార్గాన్ని ఖండించకుండా మోన ముద్ర దాల్చారు. తాను భారత్‌పట్లసంతోషంగా లేననిట్రంప్ ప్రకటించాడు. అతగాడిని "సంతుష్టీకరించేందుకే" మోన దౌత్యమా! మొత్తానికి మోడీ అమెరికా పట్ల వ్యవహరిస్తున్న తీరు అలీన విదేశాంగ విధానానికి పూర్తి వ్యతిరేకమైనది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనేఅంశాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. కొన్ని నెలల పాటు మదురో నివశించే భవనం లాంటిదే ఒకటి ఏర్పాటు చేసి రెక్కీ నిర్వహించారని, మదురో సిబ్బందిని ప్రలోభపెట్టి వివరాలు తెలుసుకున్నట్లు చెబుతున్నారు. అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగజ్, ఆమె సోదరుడు జార్జి ఇద్దరూ వామపక్ష గెరిల్లా కుటుంబం నుంచి వచ్చిన వారే. మదురో పాలకుడైతే జార్జి విధానాల రూపకల్పనలో భాగస్వామిగా ఉన్నాడు.

వారి తండ్రి జార్జి ఆంటోనియో రోడ్రిగజ్ 1970వ దశకంలో వెనిజులా నిరంకుశత్వాన్ని వ్యతిరేకించిన గెరిల్లా పోరాట యోధుడు. అతన్ని పట్టుకొని పోలీసులు కస్టడీలో చంపివేశారు. డెల్సీ అమెరికా విదేశాంగ మంత్రితో సంబంధాలు కలిగి ఉన్నారనే వార్తలు వచ్చాయి. ఇవి ఛావెజ్ అభిమానుల్లో అనుమానాలు రేకెత్తించటానికి ఎత్తుగడగా వ్యాపింపచేసినవి కూడా కావచ్చు.

చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతి సూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించిన ఉదంతాలు కోకొల్లలు. అది సమర్ధించని నియంతలు లేరు, మారణకాండ లేదు. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో! రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ హిట్లర్ యూదుల మారణకాండకు పాల్పడినా, అనేక దేశాలను ఆక్రమించుకోవటం ప్రారంభించినా "ప్రజాస్వామిక ముసుగు" వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు, అమెరికా ఆయుధాలు కూడా అందించింది. సోవియట్ కమ్యూనిస్టుల మీదకు వెళ్లినపుడు సోషలిస్టు వ్యవస్థను అంతం చేస్తాడని కమ్యూనిస్టు వ్యతిరేకులందరూ ఆనందించారు. ఉక్కు మనిషి స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించి చుక్కలు చూపించిన తరువాత హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరు ?

తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. అది అక్కడితోనే ఆగదు. రెండవ ప్రపంచ యుద్ధంతో భౌతిక వలసలు సాధ్యం కాదని గ్రహించిన సామ్రాజ్యవాదులు ప్రపంచీకరణ పేరుతో మార్కెట్లను స్వాధీనం చేసుకొనేందుకు చూశారు. అది కూడా సాధ్యం కాదని అనుభవం తేల్చింది. అందుకుగాను అంతకు ముందు నాటి ఆక్రమణలు మినహా మరో మార్గం లేదని, గతంలో తమ పెరటి తోటగా పరిగణించిన లాటిన్ అమెరికాతోనే ప్రారంభం అని వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదంగా చరిత్రలో నమోదైంది. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిర పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నట్లుగా ఉంది. ఉక్రెయిన్, పాలస్తీనాలోని గాజా, వెస్ట్ బ్యాంక్, కాంగో, సూడాన్‌లో దాడులు, అంతర్యుద్ధాలు, రష్యా, ఇరాన్, వెనిజులాలపై ఆంక్షలు, ఐరాస ప్రసంగాల వేదికగా మారి చేష్టలుడిగి చూస్తున్నదిగా మారటం, సోవియట్‌తో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత అమెరికా అనేక దేశాల మీద దాడులకు

పూనుకోవటం, సిరియా, లిబియాల్లో జోక్యం, గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు మద్దతు, ఇరాన్‌పై దాడి, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో పరాభవం. మొత్తం మీద ప్రపంచంలో విలువైన వనరులను చేజిక్కించుకొనేందుకు అడ్డగోలు చర్యలకు పాల్పడుతున్న అమెరికా తీరు ఇటీవలి కాలంలో మరింతగా ప్రపంచానికి తేటతెల్లమైంది.

వెనిజులాలో జరిగిన దుర్మార్గానికి అమెరికా, ఐరోపా, ఇతర అమెరికా అనుకూల దేశాల్లోని మీడియా "ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన నెలకొల్పే చర్య"గా వర్ణించి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. అమెరికా చెప్పిన కట్టుకతలనే వల్లిస్తున్నాయి. ఒక పథకం ప్రకారం వెనిజులాలో తన తొత్తు మరియా కొరీనా మచాడోకు నోబెల్ బహుమతి ఇప్పించిన అమెరికా ఇప్పుడు ఆమెతో చిలుక పలుకులు పలికిస్తున్నది. పశ్చిమ దేశాల మీడియాకు అవే వేదవాక్కులుగా చెబుతున్నది. వెనిజులా మాదక ద్రవ్యాల కేంద్రంగా ఉన్నట్లు చివరికి అమెరికా సంస్థలు కూడా చెప్పలేదు. డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మిని(స్టేషన్ (డిఇఎ) తాజా నివేదికలో ఒక పేరాలో మాత్రమే పేర్కొన్నది. ఐరాస వంద పేజీల నివేదికలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. ఐరోపా సమాఖ్య నివేదికలో కూడా అంతే. అయినా సరే పశ్చిమ దేశాల మీడియాకు అవేవీ పట్టలేదు. మదురో నియంత అంటూ రోత పాటలను పాడుతున్నాయి.


గత పాతిక సంవత్సరాలుగా వెనిజులా కొరకరాని కొయ్యగా తయారైంది. క్యూబా చమురు అవసరాలు తీరుస్తున్నది, పెద్ద మొత్తంలో చైనాకు సరఫరా చేస్తున్నది, ఒక్క వీటికే కాదు, ఎవరు వస్తే వారికి విక్రయిస్తున్నది. మన దేశం 2024లో 140 కోట్ల డాలర్ల మేర చమురు దిగుమతి చేసుకుంది. ట్రంప్ బెదిరించటంతో 2025లో 81 శాతం తగ్గించింది. ట్రంప్ ఎలాంటి శషభిషలు లేకుండా తన నిజస్వరూపాన్ని బయటపెట్టాడు. కట్టుకథలు చెప్పినా నమ్మే స్థితిలో ప్రపంచం లేదు, శాసించేదిగా అమెరికా లేదు. ఇప్పటికీ బలమైన శక్తిగా ఉన్నప్పటికీ అదుపు చేసే శక్తి దానికి లేదు. ఇంకా ఆలశ్యం చేస్తే ఉన్న పట్టుకూడా జారిపోయేట్లు ఉన్నదని భావించి అమెరికా తెగింపుకు దిగింది.

భద్రతా మండలిలో ఒక శాశ్వత రాజ్యంగా ఉండి మరో సర్వసత్తాక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిందంటే ఐరాస ఉండీ లేనట్లే. తాను భాగస్వామిగా ఉండి నెలకొల్పిన అనేక సంస్థలు అనివార్యమై తనకే అడ్డుపడుతుండటంతో క్రమంగా అమెరికా వాటిని నాశనం చేస్తున్నది. వెనిజులాను ఆక్రమించటం దాని బలహీనతకు చిహ్నం తప్ప బలానికి కాదు. రష్యాను శాసించలేదని ఉక్రెయిన్ సంక్షోభం వెల్లడించింది. చైనా మిలిటరీ రీత్యా కూడా బలపడుతున్నది. ఈ రెండూ కలసి వాషింగ్టన్‌ను సవాలు చేస్తున్నాయి.

అమెరికా ఎత్తుగడల గురించి రకరకాల అభిప్రాయాలు వెలువడుతున్నాయి. మదురోను పట్టుకోవటం కాదని, అసలు లక్ష్యం చైనా అన్నది వాటిలో ఒకటి. చైనాను దెబ్బ తీసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చిప్స్ అందకుండా ఇప్పటికే ఒక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రపంచంలో చమురు దిగుమతి చేసుకొనే దేశాలలో చైనా అగ్రస్థానంలో ఉంది. వెనిజులా ఒక ప్రధాన సరఫరాదారు, అక్కడ చైనా పెట్టుబడులు కూడా ఉన్నాయి. అక్కడి చమురును స్వాధీనం చేసుకుంటే చైనాకు సరఫరా నిలిపివేయవచ్చు. మరో ప్రధాన సరఫరాదా రు ఇరాన్ మీద కూడా మిలిటరీ చర్య ద్వారా దాన్ని ఆక్రమించుకొనేం దుకు అమెరికా చూస్తున్నది. ఇదే సమయంలో మరో ప్రధాన వనరుగా ఉన్న రష్యాను కూడా చైనా నుంచి దూరం చేయాలనే ఎత్తుగడ ఉంది. దానిలో భాగంగానే ఉక్రెయిన్‌లో కోరిన ప్రాంతాలను అప్పగించేం దుకు కూడా సిద్ధపడుతున్నట్లు ట్రంప్ తీరుతెన్నులు ఉన్నాయి.

అయితే అది జరగాలంటే అనేక చిక్కుముడులు ఉన్నాయి. అమెరికా చెలగాటం తమకు ప్రాణగండంగా ఐరోపా భావిస్తే ప్రపంచ రాజకీయాలే మరో మలుపు తిరుగుతాయి. మొత్తం మీద చెప్పాలంటే చైనాకు చమురు దొరక్కుండా చేయాలనే ఎత్తుగడలో అమెరికా ఉంది. భారత్ మీద తాను ఆగ్రహంగా ఉన్నట్లు వారికి తెలుసని ఈ సందర్భంగా ట్రంప్ చేసిన ప్రకటన నరేంద్ర మోడీని మరింతగా ఇరకాటంలోకి నెట్టింది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపివేయించానని పదే పదే చెప్పిన ట్రంప్ వాణిజ్య ఒప్పందం గురించి ఇంకా పట్టుబడుతూనే ఉన్నాడు. ఒకవైపు పాకిస్తాన్, మరో వైపు నుంచి బంగ్లాదేశ్‌ను మన మీదకు ఉసిగొల్పుతున్నాడు. అమెరికా ఒక దేశాధ్యక్షుడిని పదవి నుంచి కూల్చివేయటం నికోలస్ మదురోతోనే ప్రారంభం కాలేదు. ఇదే ఆఖరిదీ కాబోదు. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు మన ముందు న్నాయి. అమెరికా దుర్మార్గాలకిది పరాకాష్ట. యావత్ ప్రపంచం ఏకమై వీటిని వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# బెంగళూరులో గూగుల్ భారీ క్యాంపస్..!



అమెరికా వర్క్ వీసాల హెచ్1బి నిబంధనలను మరింత కఠినతరం చేసిన విషయం తెలిసిందే. కొత్తగా హెచ్1బి వీసా తీసుకోవాలనుకునే ఉద్యోగులు, కంపెనీలు అక్షరాలా లక్ష డాలర్లు చెల్లించాల్సిందే. దీంతో విదేశీ ఉద్యోగులను నియమించుకోవడం అక్కడి కంపెనీలకు కత్తిమీద సాములామారింది. ఈనేపథ్యంలో టెక్ దిగ్గజమైన తన భవిష్యత్ వర్క్ ఫోర్స్ ను ఎక్కడ విస్తరించాలన్నదానిపై కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వీసాల కోసం ఎదురుచూడకుండా.. భారత్ పై మరింత పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 20 వేల మందికి పైగా ఉద్యోగులకు ఆ కంపెనీలో పనిచేసే అవకాశం లభిస్తుందని బ్లూమ్ బర్గ్ నివేదిక వెల్లడించింది. వైట్ ఫీల్డ్ లోని అలెంబిక్ సిటీఈ ప్రాజెక్టుకు కేంద్రంగా నిలవనుంది. బెంగళూరులో ఉన్న ప్రధాన ఐటీ కారిడార్లలో ఇది కూడా ఒకటి. గూగుల్ మాతృసంస్థ అయిన అల్ఫాబెట్ ఇప్పటికే అక్కడ ఒక ఆఫీస్ ను లీజుకు తీసుకోగా.. మరో రెండు టవర్లకు ఆప్షన్లు పొందింది. సుమారు 24 లక్షల చదరపు అడుగుల్లో మూడు టవర్లు ఉన్నాయి. బ్లూమ్ బర్గ్ నివేదిక ప్రకారం.. 6.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న టవర్.. కొద్ది నెలల్లోనే సంస్థ ఉద్యోగులకు అందుబాటులోకి రానుంది. మిగతా రెండు టవర్ల నిర్మాణం ఏడాది కాలంలో పూర్తయ్యే అవకాశం ఉంది. వీటిలో అల్ఫాబెట్ అధికారికంగా ఒక టవర్ కు సంబంధించిన లీజు గురించి మాత్రమే వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో సుమారు 14 వేల మంది గూగుల్ ఉద్యోగులు ఉండగా.. వైట్ ఫీల్డ్ క్యాంపస్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే.. గూగుల్ ఇండియా వర్క్ ఫోర్స్ మరింత రెట్టింపు కానుంది. దీనివల్ల గ్లోబల్ కార్యకలాపాల్లో భారత్ కు మరింత ప్రాధాన్యం పెరగుతుందని నిపుణులు చెప్తున్నారు. గత ఏడాది బెంగళూరులో గూగుల్ అతిపెద్ద క్యాంపస్‌ను ప్రారంభించింది. ఇందులో వినోద సదుపాయాలు, భారీ క్యాంటీన్లు ఉన్నాయి. అప్పటి నుంచి నియామకాలు వేగంగా జరుగుతున్నాయి. క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ లీడర్‌షిప్, మెషిన్ లెర్నింగ్, చిప్ డిజైన్, అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ వంటి విభాగాల్లో వందలాది ఉద్యోగాల కోసం గూగుల్ ప్రకటనలు జారీ చేసింది. కొన్ని పోస్టులకు పీహెచ్‌డీ అర్హతలు కూడా నిర్దేశించింది. యూట్యూబ్ కూడా జనరేటివ్ ఏఐ టూల్స్ అభివృద్ధి కోసం భారత్‌లో తన ఇంజినీరింగ్ టీమ్‌ను విస్తరిస్తోంది. బెంగళూరులో ఉన్న ప్రధాన ఐటీ కారిడార్లలో ఇది కూడా ఒకటి.

# తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరిగాయి..!?



తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ.2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ.20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ.2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

# జియో బ్లాక్‌రాక్ సంపద నిర్వహణ సేవలు!

దేశీయ సంపదనిర్వహణ పరిశ్రమలో 20 కోట్ల మందికి సేవలు అందించే అవకాశం ఉందనే అంచనాతో, జియో బ్లాక్‌రాక్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ 'ప్రత్యేకించిన సూచనలు అందించడానికి' ఒక టెక్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించింది. ఈ సేవల కోసం వినియోగదారులు ఏడాదికి రూ.350 ప్రారంభ ధర చెల్లించాల్సి ఉంటుంది. బ్లాక్‌రాక్ అలాడిన్ టెక్నాలజీతో నడిచే ఈప్లాట్‌ఫామ్, మ్యూచువల్ ఫండ్ ఎంపికలపై సలహాలుఅందిస్తుంది. అంతర్జాతీయంగా 14లక్షల కోట్ల డాలర్లకు పైగా ఆస్తులను నిర్వహిస్తూ, మన దేశంలో జియోతో కలిసి బ్లాక్‌రాక్.. పెట్టుబడి సలహా వేదికను తీసుకొచ్చింది. ఇందులో నమోదైన వినియోగదారుల రిస్క్ ప్రొఫైల్, పెట్టుబడి లక్ష్యాలను తెలుసుకుని, వారికి సలహాలను అందించడానికి ఈ ప్లాట్‌ఫామ్ ప్రయత్నిస్తుందని కంపెనీ తెలిపింది. రోజువారీపర్యవేక్షణ ఉంటుందని పేర్కొంది. రూ.లక్ష విలువైన పర్యవేక్షణ ఆస్తులకు ఏడాదికి రూ.350 చెల్లించాలి. తదుపరి ఆస్తుల విలువలో 0.35% చొప్పున రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ప్రారంభంలో తొలి 3 నెలలు ప్లాట్‌ఫామ్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చని కంపెనీ ఎండీ, సీఈఓ మార్క్ పిల్గ్రిమ్ వెల్లడించారు.

# బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీతో నూతన బస్సుల తయారీ

బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీతో కొత్త ఎలక్ట్రిక్ బస్సులను తయారు చేయనున్నట్లు ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ వెల్లడించింది. వచ్చే త్రైమాసికం నుంచే వీటిని ఉత్పత్తి చేయనున్నట్లు ఎంఇఐఎల్‌కు చెందిన ఒలెక్ట్రా ఓ ప్రకటనలో పేర్కొంది. భారత ఇవి బస్ రంగంలో తొలిసారిగా ఒలెక్ట్రా అభివృద్ధి చేసిన బ్లేడ్ బ్యాటరీ ప్యాక్‌కు లభించిన సర్టిఫికేషన్ సంస్థకు కీలక మైలురాయిగా నిలిచిందని సంస్థ ఎండి మహేష్ బాబు వెల్లడించారు. ఇది సంస్థ టెక్నాలజీ ఆధారిత వృద్ధి వ్యూహాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. శుభ్రమైన, సమర్థవంతమైన, సుస్థిర మొబిలిటీ పరిష్కారాల ద్వారా దేశంలో విద్యుత్ వాహన రంగంలో వస్తున్న మార్పులకు ఒలెక్ట్రా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3) ఆర్థిక ఫలితాలకు ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.

ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ.. బ్లేడ్ బ్యాటరీ సాంకేతిక పరిజ్ఞానంతో నూతన బస్సుల ఉత్పత్తి ప్రణాళికను వెల్లడించారు. క్రితం క్యూ3లో 385 ఎలక్ట్రిక్ వాహనాలను డెలివరీ చేసి సంస్థ కొత్త రికార్డును నెలకొల్పిందన్నారు. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే డెలివరీలు 37 శాతం పెరిగాయి. కంపెనీ ఆదాయం 29 శాతం పెరిగి రూ.663.60 కోట్లకు చేరింది. కంపెనీ నికర లాభం రూ.46.68 కోట్లుగా నమోదయ్యింది.



# లోన్ యాప్‌ల ఆగడాలు – పరిష్కారం!




నేటి ఆధునిక కాలంలో డిజిటల్ అక్షరాస్యత పెరగడం ఆహ్వానించదగిన పరిణామమే. దేశంలోని 145 కోట్ల మంది జనాభాలో దాదాపు 115 కోట్ల మంది మొబైల్ యూనిట్లను ఉపయోగిస్తున్నారు. ఒక విధంగా చూస్తే, మొబైల్ వినియోగం తప్పనిసరిగా మారింది. వయస్సు, వృత్తితో సంబంధం లేకుండా, ఇది దైనందిన జీవితంలో అంతార్భాగమైంది. దీనినొక ఆవకాశంగా తీసుకొని, అనేక వాణిజ్య, వ్యాపార సంస్థలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, వంచించడానికి ప్రయత్నిస్తున్నాయి. క్రమేపీ ఈ మొబైల్ సేవల బాధితులు పెరిగిపోతున్నారు.

ఈ సందర్భంలో మొబైల్ సేవలను ఉపయోగించి రుణాలు మంజూరు చేసే సంస్థలు వందలు, వేలుగా పుట్టుకొచ్చాయి. కోరిన తక్షణమే రుణాన్ని మంజూరు చేసే సదుపాయాన్ని ఈ సంస్థలు అందిస్తున్నాయి. దీని మాటున అర్హతా ప్రమాణాలు పాటించకుండా, రుణాలు మంజూరు చేయడం, విపరీతమైన వడ్డీని విధించడం, రుణ వసూళ్లకు నేరపూరితమైన పద్ధతులను పాటించడం, భౌతికంగాను, మానసికంగాను వేధించడం, చివరకు రుణగ్రస్థులు ఆత్మహత్య చేసుకొనే వరకు పీడించడం వంటివి వెలుగులోకి వస్తున్నాయి. ఈ విషయాలపై అవగాహన కల్పించడం కోసం 'అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం' (ఐద్వా) ఇటీవల (జులై 2025) బాధితులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. బాధితుల గాథలను వింటే ఇదొక సామాజిక సమస్యగా మారిందని తెలుస్తుంది. మొబైల్ యాప్‌ల ద్వారా రుణం అందించే ఈ సంస్థలు ముఖ్యంగా 'యువత'పై దృష్టి సారించి, వారిని ప్రలోభ పెడుతూ రుణం, వడ్డీ వసూళ్లకుగాను వారి తల్లిదండ్రులను, కుటుంబీకులను, స్నేహితులను, ఇతరులను అనేక వేధింపులకు గురిచేస్తున్నట్లు బాధితులు మొరపెట్టుకున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఇంటి తలుపులు తట్టడం, అసభ్య పదజాలంతో దూషించడం, సామాజికంగా వారి స్థాయిని హీన పరచే విధంగా ప్రవర్తించడం వెలుగులోకి వచ్చాయి. ఆయా సందర్భాలలో పోలీసుల జోక్యం నామమాత్రంగా ఉంటున్నది.

భారతదేశంలో ఏదైనా సంస్థ డిపాజిట్లు సేకరించడం, రుణాలను మంజూరు చేయడం వంటి ఆర్థిక కార్యకలాపాలను నిర్వర్తించాలంటే రిజర్వు బ్యాంకు అనుమతి తప్పనిసరి. ఆవిధంగా అనుమతి పొంది డిజిటల్ రూపంలో యాప్‌ల ద్వారా రుణాలను మంజూరు చేసే అనుమతి జులై 2025 నాటికి సుమారుగా 1600 సంస్థలకు ఉన్నది. రిజర్వుబ్యాంకు వీటిని డిజిటల్ లెండింగ్ యాప్స్ (డి.ఎల్.ఎలు)గా పిలుస్తుంది. రిజర్వుబాంకు అనుమతి లేకుండా ఈ కార్యకలాపాలను నిర్వహిస్తున్న సంస్థలు అనేకం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఉదాహరణకు %-% అభిషేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్ దాందాపు 40 డొల్ల కంపెనీల ద్వారా 750 కోట్ల రూపాయల రుణ వ్యాపారం చేశాడని, ఆపైన అతను అరెస్టయ్యాడని తెలుస్తున్నది. ఈ విధంగా నకిలీ రుణ యాప్‌లను నిర్వహిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకొనే విషయంగా రిజర్వు బాంకు ఎప్పటికప్పుడు వాటిని నిషేధిస్తూ, వాటి వివరాలను ప్రజలకు తెలియజేస్తున్నది. రిజర్వు బాంకు సమాచారం ప్రకారం 2022–2024 మధ్య కాలంలో దాదాపు 600 వరకు ఇటువంటి నకిలీ సంస్థలు యాప్‌ల ద్వారా కార్యకలాపాలను నిర్వర్తించినట్లు గుర్తించింది. వాటిపై చట్టపరమైన చర్య తీసుకొంటున్నది. అయితే అనేక రూపాలలో ఈ యాప్‌లు, సంస్థలు పుట్టుకొస్తున్నాయి. దీనిని ఆర్థిక, సైబర్ నేరంగా పరిగణించాలి. తమకు అందుతున్న ఫిర్యాదు ఆధారంగా మోసపూరిత, నకిలీ యాప్‌లను తమ యాప్ స్టోర్‌ల నుండి తొలగిస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ, నకిలీ రుణదాతలు ఏదో ఒక రూపంలో మరలా ప్రత్యక్షమవుతూనే ఉన్నారు. అంతకంతకు పెరిగిపోతున్న ఈ రుణ యాప్‌ల ఆగడాలను అరికట్టేందుకుగాను రిజర్వు బ్యాంకు 2025 మే 8న కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. యాప్‌ల ద్వారా రుణాలు తీసుకుంటున్న వారందరూ వీటిని క్షుణ్ణంగా తెలుసుకోవాలి. వీటిని దృష్టిలో వుంచుకొని, తగిన జాగ్రత్తలు తీసుకొనేలా ఏయే అంశాలను గమనించాలో తెలుసుకొందాం. ముందుగా రుణం పొందాలనుకుంటున్న కంపెనీ యాప్‌ను ఎవరు నిర్వహిస్తున్నారో గమనించాలి. అలాగే ఆ యాప్ ఏ స్టోర్‌లో వుందో చూడాలి. ఈ యాప్ గురించి తెలుసుకోవడానికి, వారిపై ఏవైనా ఫిర్యాదులు ఉన్నాయా అన్న విషయం తెలుసుకోవడానికి, ఆ యాప్‌కు ఆతిథ్యం (హోస్ట్) చేస్తున్న కంపెనీకి ఈ మెయిల్ పెట్టవచ్చు. అయితే రుణం తీసుకొనే తొందరలో చాలా మంది ఈ పని చేయరు. ఆ తరువాత వడ్డీకి సంబంధించి పూర్తి అవగాహన ఉండాలి. ఈ కంపెనీలు అధిక వడ్డీని వసూలు చేయడమనేది పరిపాటి. వడ్డీ సాలీనా 9.99 శాతం నుండి 45 శాతం వరకు ఉంటున్నది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 'స్టాష్ ఫిన్' అనే కంపెనీ వడ్డీ సంవత్సరానికి 45 శాతం. అంటే దాదాపు నెలకు నాలుగు రూపాయలు. అదేవిధంగా 'పెసెన్స్' అనే కంపెనీ 40 శాతం వసూలు చేస్తున్నది. వీటిలో నెలవారీ వడ్డీ వసూలు చేసేవి, మూడు నెలలకొకసారి చేసేవి ఉన్నాయి. అయితే నెలవారీ వసూలు చేసేవే ఎక్కువ. వడ్డీ ఎంత శాతం వసూలు చేయాలనే దానిపై రిజర్వుబాంకు నిబంధన గాని, గరిష్ఠ పరిమితి గాని ఏమీ లేదు. ఇంకొక మతలబు ఏమంటే రుణం తీసుకొనే వ్యక్తికి వడ్డీ విషయాన్ని చాలా కంపెనీలు ముందుగా తెలియజేయటం లేదు. అదే విధంగా రుణ షరతుల గురించి కూడా చాలా గోప్యత ఉంటు న్నది. ఈ విషయంలో రుణం తీసుకొనే వ్యక్తి అప్రమత్తంగా ఉండాలి. మూడవది, మంజూరు చేయబడిన మొత్తాన్ని రిజర్వు బ్యాంకు నిబంధనల ప్రకారం రుణం తీసుకొన్న వ్యక్తి బ్యాంకు ఖాతాలో జమ చేయాలి. కాని చాలా కంపెనీలు డిజిటల్ పేమెంట్ ఖాతాలు నిర్వహించే కంపెనీల 'వాలెట్'లు, మూడవ వ్యక్తి (థర్డ్ పార్టీ) ఖాతాలలో జమ చేస్తున్నాయి. చాలా సందర్భాలలో ఆ థర్డ్ పార్టీ రుణం ఇచ్చే కంపెనీకి అనుబంధ సంస్థ అయి ఉంటుంది. కాబట్టి దీనిని గమనించాలి.

నాల్గవది, ప్రాసెసింగ్ చార్జీలు. ఇవి ఎంత, ఏమిటి అనే విషయంగా స్పష్టత ఏమీ ఉండదు. చాలా సందర్భాలలో ఇవి రుణం మొత్తంలో 5 శాతం నుండి 10 శాతం వరకు ఉంటున్నాయి. వీటిని అప్పు తీసుకున్న వారికి ముందుగా తెలియజేయడం లేదు. వీటిపైన కూడా రిజర్వుబాంకు నియంత్రణ ఏమీ లేదు. ఎక్కువ కంపెనీలు రుణం మంజూరు చేసేటప్పుడే, ఈ చార్జీలను మినహాయించుకొని, మిగిలిన మొత్తాన్ని అతనికి బదిలీ చేస్తున్నాయి.

ఐదవది అతి ముఖ్యమైనది రుణగ్రహీతకు జీవిత బీమా చేయడం. ప్రతి కంపెనీ దీనిని తప్పనిసరి చేస్తున్నాయి. పైకి ఇది రుణగ్రహీత అనుకోని సందర్భంలో మరణిస్తే కంపెనీకి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు అనిపిస్తుంది. దీని ప్రీమియమ్‌లన్నీ కూడా రుణ గ్రహీతే చెల్లించాలి. ఇవి వడ్డీతో కలిపి వసూలు చేయబడతాయి. ఇటీవల జరిపిన కొన్ని అధ్యయనాలు, పోలీసు కేసుల ద్వారా వెలుగులోకి వచ్చిన అంశం ఏమంటే రుణ గ్రహీతలు అప్పు చెల్లించలేని సందర్భాలలో వారిని చనిపోయేందుకు ప్రేరేపిస్తున్నారు. ఇది ఇంకా నిగ్గు తేలవలసి ఉంది. ఏదైనా ప్రత్యేక దర్యాప్తును ఆదేశిస్తే తప్ప, ఇటువంటి విషయాలు వెలుగులోకి రావు.

ఆరవది రుణ గ్రహీతను, వారి కుటుంబ సభ్యులను మానసికంగా, సామాజికంగా వేధించడం. దీనికి సంబంధించి అనేక సందర్భాలలో కేసులు నమోదవుతున్నాయి. వసూలుకుగాను కంపెనీలు కొంతమంది ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవడం, వారి ద్వారా అమానవీయ కార్యకలాపాలు చేపట్టడం సాధారణంగా మారుతున్నది. దీనిని అరికట్టకపోతే ఇదొక సామాజిక సమస్యగా పరిణమిస్తుంది. ఈ విషయమై రుణం ఇచ్చే కంపెనీకి (ఆర్.బి.ఐ రెగ్యులేటెడ్ ఎంటిటీ), ఏజెంటుకు (లోన్ సర్వీస్ ప్రొవైడర్–ఎల్.ఎస్.పి) మధ్య తప్పనిసరిగా కాంట్రాక్టు అగ్రిమెంట్ ఉండాలని రిజర్వు బ్యాంకు స్పష్టం చేసింది. అప్పుడే ఏజెంట్ అనైతిక చర్యలకు లోన్ కంపెనీని బాధ్యుని చేయగలుగుతాం. అలాగే రిజర్వుబాంకు రుణానికి సంబంధించిన నియమ నిబంధనలన్నింటిని ముందుగానే రుణగ్రహీతకు తెలియ చేయాలని, రుణం మంజూరు చేసిన వెంటనే, అతని వెంటపడకుండా ఒక 'కూలింగ్ ఆఫ్' కాలం ఉండాలని నిర్దేశించింది.

## ప్రాణం కాపాడిన పచ్చబొట్టు

**మహబూబ్ నగర్:,తెలంగాణ దిశ :** భూమి మీద నూకలు ఉంటే.. చావు చివరి అంచుదాక వెళ్ళినా సరే బతుకుదారు అంటారు పెద్దలు. ఇతడి విషయంలోకూడా అదే జరిగింది. అతడు తన చాతి మీద పొడిపించుకున్న నాయకుడి పచ్చబొట్టు ప్రాణాలు కాపాడింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజకీయాభిమానం ఒక్కోసారి ప్రాణాలు కూడా కాపాడుతుందని ఈ సంఘటన నిరూపించింది. ఉమ్మడి పాలమూరు జిల్లా వనపర్తి పట్టణంలో పీర్ల గుట్ట అనే ఓ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతానికి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమకారుడు. పైగా ఇతడికి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంటే ప్రాణం. అతని మీద ఉన్న ఇష్టంతో చాతి మీద పచ్చబొట్టు పొడిపించుకున్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని కూడా రాయిం చుకున్నారు. తెలంగా ణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రమేష్.. భారత రాష్ట్ర సమితిలో కీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. కొంతకాలంగా రమేష్ హైదరాబాద్ లో ఉంటున్నారు. అక్కడ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తు న్నారు. సరిగ్గా మూడు రోజులక్రితం వనపర్తి వచ్చారు. పీర్లగుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో తమ బంధువులు నివాసం ఉంటుంటే అక్కడికి వెళ్లారు. ఆదివారం వారు టిఫిన్ పెట్టడంతో తిన్నారు.

ఆ తర్వాత ఒకసారి అస్వాస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు కదిలించినప్పటికీ చలనం లేకపోవడంతో చనిపోయారని భావించారు. రమేష్ చనిపోయాడని కుటుంబ సభ్యులందరూ బంధువులకు సమాచారం అందించారు. అందరూ వచ్చిన తర్వాత అంత్య క్రియలకు ఏర్పాట్లు చేశారు. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డికి కూడా చెప్పారు. రమేష్ గురించి నిరంజన్ రెడ్డికి తెలుసు కాబట్టి.. ఆయన అంత్యక్రియలకు హాజరు కావడానికి వచ్చారు. అయితే రమేష్ మృతదేహం పై తన పచ్చబొట్టు ఉండడాన్ని చూసి నిరంజన్ రెడ్డి చలించి పోయారు. అంతేకాదు రమేష్ శ్వాస తీసుకుంటున్నట్టు పచ్చబొట్టు ద్వారా నిరంజన్ రెడ్డికి అనిపించింది.

# అడవి దారిలో నడిచి.. అంగన్‌వాడీ నడిపి



మొన్నీమధ్య 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆఫీసుకు ప్రతిరోజూ విమానంలో ప్రయాణిస్తున్న మహిళ గురించి వార్తల్లో వచ్చింది. ఆమె వృత్తినిబద్ధతను అందరూ కొనియాడారు. లక్షల్లో జీతం సంపాదిస్తున్న ఆమె జీతంలో చాలా భాగం ప్రయాణానికే ఖర్చు పెడుతోందని ఆశ్చర్యపోయారు. అయితే ఇప్పుడు మనం చెప్పుకుంటున్న అన్నాలక్ష్మి అనే మహిళ అంత జీతం అందుకోవడం లేదు. అంతెత్తున విమానంలోనూ ప్రయాణించడం లేదు. చిన్నార్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి సమీపంలో ఉన్న మారుమూల థయన్నకుడి గ్రామ అంగన్వాడీ కార్యకర్తగా రూ.12,500 జీతానికి ఆమె పనిచేస్తోంది. 17 ఏళ్లుగా ఆ కేంద్రంలో పిల్లలకు విద్య చెప్పేందుకు ఆమె ప్రతిరోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తోంది. ఆ దారిలో 6 కిలోమీటర్ల మేర రహదారే లేదు. వన్యమృగాలు ఏ వైపు నుండి వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మొన్నీమధ్యే ఫిబ్రవరి 6న ఓ గిరిజనుడిని అడవి ఏనుగు దాడి చేసి చంపేసింది. ఈ ఘటన జరిగిన తరువాత కూడా అన్నాలక్ష్మి ఆ దారి గుండానే ప్రయాణించింది. పదిరోజుల క్రితం, ఆ వ్యక్తిని చంపిన ఏనుగు అన్నాలక్ష్మిని కూడా వెంబడించింది. ఎలాగోలా దాన్ని నుండి తప్పించుకుని మరుసటి రోజు మళ్లీ యథావిధిగా తన ప్రయాణాన్ని కొనసాగించింది ఆమె.

'2007లో 21 ఏళ్ల వయసులో అంగన్వాడీ కార్యకర్తగా ఇక్కడికి వచ్చాను. ఈ ప్రాంతంలోని గిరిజనులు నా జీవితంలో భాగమైపోయారు. మా ఇంటి నుండి అంటే పల్లానాడు నుండి ఉదయం 6:45కి బయల్దేరతాను. మరయూర్ టౌన్ నుండి చిన్నర్ కేంద్రానికి చేరుకుంటాను. అక్కడికి నుండి అంగన్వాడీకి వెళ్లేందుకు మొత్తం 16 కిలోమీటర్లలో 6 కిలోమీటర్లు అడవిగుండా ప్రయాణించాలి. ఇదొక్కటే దారి. తిరిగి మళ్లీ 5 గంటలకు నేను ఇంటికి చేరేవరకు నా ఫోను సిగల్స్ కూడా పనిచేయవు. అంటే మార్గమధ్యంలో నాకు ఏదైనా ప్రమాదం జరిగినా బయట వ్యక్తులకు వెంటనే తెలియదు' అని అన్నాలక్ష్మి తన రోజువారీ దినచర్య గురించి చెబుతున్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ దారిలో ప్రయాణి స్తున్న అన్నాలక్ష్మి అక్కడి గిరిజన కుటుంబాల్లో ఒకరిగా మారిపో యారు. వారితో మాట్లాడుతూ వన్యప్రాణుల కదలికలు,తప్పించుకో వడం వంటి ప్రాణరక్షణ చర్యలను తెలుసుకున్నారు. 'గిరిజనుల నుండి పొందిన ఆ అవగాహనతో జంతువుల పాదముద్రలు గమనిస్తూ వెళతాను. అయినా దాడి జరుగుతూనే ఉంటుంది. నా సహాయకురాలు అల్ఫోన్సాతో వెళ్తున్నప్పుడు మొన్నీమధ్యే ఓ అడవి ఏనుగు మమ్మల్ని వెంబడించింది. చెట్ల చాటున, రాళ్ల మాటున దాక్కుని ఎలాగోలా దాన్నినుండి తప్పించుకున్నాం' అని ఇటీవల జరిగిన ప్రమాదం గురించి ఆమె గుర్తుచేసుకున్నారు.

సాధారణంగా గిరిజన ప్రాంతాల్లో చదువు నేర్చుకునేందుకు పిల్లలను బడికి పంపరు. ఈ విషయం గురించి అన్నాలక్ష్మి తన అనుభవాన్ని ఇలా పంచుకున్నారు. 'ఇక్కడి ప్రజలు తమ పిల్లలను ఓ గుడ్డలో చుట్టుకుని వీపుకి తగిలించుకుని తాము పనిచేసే చోట్లకి తీసుకెళ్లిపోయేవారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. తల్లులతో అడవిలోకి వెళ్లేకంటే నాతో స్కూలుకి రావడానికే పిల్లలు ఇష్టపడుతున్నారు' అని అన్నాలక్ష్మి గర్వంగా చెప్పారు.

ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న అన్నాలక్ష్మి ఇప్పుడు ఇద్దరు బిడ్డల తల్లి. ఒకపక్క ఇంటిని చూసుకుంటూ, పిల్లల సంరక్షణ చేస్తూ ప్రమాదకర పరిస్థితిల్లో ఉద్యోగం చేయడం అంత ఆషామాషీ కాదు. '2016లో ఇంటికి తిరిగివస్తుండగా రోడ్డు యాక్సిడెంట్ జరిగింది. నేను మరయూర్ టౌన్ ఆస్పత్రిలో చేరిన సాయంత్రానికి గాని మా కుటుంబసభ్యులకు తెలియలేదు.

## లెబనాన్‌పై దాడులు మానవ హక్కుల ఉల్లంఘనే..!

లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మాన వహక్కుల చట్టాలను ఉల్లంఘించడమేనని ఐరాస శరణార్థుల హైకమిష నర్ ఫిలిప్పో గ్రాండి వ్యాఖ్యానించారు. సాధారణ పౌరులను చంపడంతో పాటు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబు దాడులతో లెబనాన్‌పై విరుచుకుపడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన లెబనాన్ మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయిల్ వైమానిక దాడులు అం తర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడంతో పాటు మాన వతా కార్యకలాపాలను ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఇరాన్ మద్దతు గల హిజ్బుల్లా లక్ష్యంగా పేర్కొంటూ ఇజ్రాయిల్ చేపడుతున్న వైమానిక, భూతల దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయుల య్యారని అన్నారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అన్ని దేశాలతో పాటు, సాయం అందిస్తున్నవారు ఈ రోజు గాజాలో, లెబనాన్‌లో జరుగుతున్న మారణహోమాన్ని అపాలని అన్నారు. లెబనాన్‌లో వివిధ ప్రదేశాలలో ప్రభావితమైన ఆరోగ్య సదుపాయాలతో పాటు మానవ హక్కుల తీవ్రమైన ఉల్లంఘనల గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తనకు వివరించిందని గ్రాండి తెలిపారు. పౌరుల నివాసాలపై దాడులు కూడా ఉల్లంఘనలేనని అన్నారు. దాడులతో 2,20,000 మంది సిరియా మీదుగా లెబనాన్ సరిహద్దు దాటారని, వీరిలో 70 శాతం మంది సిరియన్లు, 30 శాతం మంది లెబనాన్ వాసులు ఉన్నారని అన్నారు. అయితే ఇవి ప్రాథమిక అంచనా మాత్రమేనని చెప్పారు. గత సిరియా ప్రధాన సరిహద్దు మస్నాపై ఇజ్రాయిల్ దాడులతో విరుచుకుపడిందని, అయితే ప్రజల వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. తిరిగి తమ నివాసాలకు చేరుకుంటున్న సిరియన్లకు తగిన భద్రత, కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఇప్పుడు సిరియా ప్రభుత్వంపై ఉందని అన్నారు.


# టార్గెట్ కమ్మ సామాజిక వర్గం!

**గుంటూరు,తెలంగాణ దిశ :** ఏపీలో రాజకీయాలు అంటేనే సామాజిక సమీకరణలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ సామాజిక వర్గాలు రాజకీయాలను శాసిస్తుంటాయి. ఫలానా కులం ఫలానా పార్టీ అని చాలా సులువుగా చెప్పవచ్చు. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్డి సామాజిక వర్గం.. కాపులంటే జనసేన.. ఇలా రకరకాలుగా విశ్లేషించుకోవచ్చు. అయితే ఒక రాజకీయ పార్టీకి బలమైన మద్దతుదారులుగా సామాజిక వర్గాలు ఉంటాయి. ఇవి సహజం కూడా. అయితే కొన్ని సామాజిక వర్గాలు కొన్ని పార్టీలను విపరీతంగా ద్వేషిస్తుంటాయి. 2019లో రెడ్డి సామాజిక వర్గం టిడిపిని ద్వేషించింది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కమ్మ సామాజిక వర్గం ద్వేషించింది. అయితే రాజకీయ పార్టీలకు సామాజిక వర్గాల మద్దతు మాట అటుంచితే.. శత్రువులుగా మారిపోవడం ఇటీవల పరిపాటిగా మారింది. అందుకే పార్టీలు ఇప్పుడు సామాజిక వర్గాల వ్యతిరేకి అనే ముద్ర పోగొట్టుకునేందుకు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలంగా పనిచేసింది కమ్మ సామాజిక వర్గం. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. దీనికి కారణం లేకపోలేదు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గం ఒక రకమైన దాడి జరిగింది. వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెందిన వారి పరిశ్రమలను వెళ్ళగొట్టారు. వీటన్నింటికీ తోడు చంద్రబాబును జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారన్న కసితో కమ్మ సామాజిక వర్గం ఒకే తాటి పైకి వచ్చింది. అయితే 2019లో రెడ్డి సామాజిక వర్గం చేసిన ఫైట్.. 2024 ఎన్నికల్లో కనిపించలేదు. అది జగన్మోహన్ రెడ్డికి మైనస్ గా మారింది.వాస్తవానికి ఏ సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవాలని వ్యూహం ఉండదు ఏ రాజకీయ పార్టీకి. అందుకే జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆ సామాజిక వర్గానికి చెందిన కొడాలి నానికి మంత్రి పదవి ఇచ్చారు. కానీ విస్తరణలో భాగంగా తీసేసారు. వల్లభనేని వంశీ మోహన్ లాంటి నేతలు వైసీపీలోకి ఫిరాయించారు. కరణం బలరాం వంటి సీనియర్ను ప్రలోభ పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. దేవినేని అవినాష్ వంటి నేతకు ప్రోత్సహించారు. అయితే అదే సమయంలో కమ్మ సామాజిక వర్గం మూలాలపై దెబ్బ తగలడంతో వారు వీటిని పరిగణలోకి తీసుకోలేదు. ఒకరిద్దరు నాయకుల తప్ప కమ్మ సామాజిక వర్గాన్ని తొక్కేసారన్న ఆరోపణలను మూటగట్టుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డికి దీని పర్యవసానాలు తెలిసాయి. అందుకే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.వల్లభనేని వంశీని పరామర్శించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చాలామందికి నచ్చలేదు. కొంతమంది సీనియర్లకు కూడా ఇది మింగుడు పడలేదు. గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెంచడానికి వల్లభనేని వంశీ లాంటి నేతలు కారణం.

# దేశానికి అవసరమైన మందు సార్వజనీన ఆరోగ్య సంరక్షణ

మెరుగైన భవిష్యత్తు ఉంటుందన్న ఆకాంక్షలు, మన చుట్టూ ఉన్న ప్రపంచంలో మెరుగైన జీవితాలు సాధ్యపడతాయన్న ఆశలు కలుగుతాయి. ప్రపంచ పర్యావరణంలో ప్రతికూల మార్పులు, సాయుధ ఘర్షణలు,వాణిజ్య యుద్ధాలు, పొంచిఉన్న అంటువ్యాధు లు, తీవ్రతరమవుతున్న ఆర్థిక అసమానతలు, సంకుచిత దేశభక్తి మాటున చెలరేగుతున్న విద్వేషపు జాతి హననాలు, వర్ణ వివక్ష వంటి అనేక సమస్యలు, సంక్షోభాల నడుమ కూడా మన చుట్టూ ఉన్న ప్రపంచం శాంతి,సౌభాగ్యాలతో విలసిల్లుతుందన్న ఆశాభావం జనాల్లో నెలకొని ఉన్నది.ఆయురారోగ్యాలతో వర్థిల్లమని మనం దీవిస్తుంటాం. అయితే మన ఆరోగ్య రంగం పరిస్థితి ఎలా ఉంది? ప్రభుత్వ వైద్య సేవలు ఏమేరకు ఆశాజనకంగా ఉన్నాయి. అన్న ప్రశ్న అదే రంగంలో పనిచేస్తున్న నాకు ఎదురవుతుంది. కెనడా లోని అల్‌బెర్టా రాష్ట్రంలోని ఓ ఆసుపత్రిలోఎమర్జెన్సీ వైద్యం కోసం వచ్చి 8గంటలు వేచి చివరికి ప్రాణాలు కోల్పోయిన 44ఏళ్ళ భారతీయ మూలాలు కలిగిన వ్యక్తి విషాద కథనం మనం విన్నాం. మన దేశంలోనూ అలాంటి పరిస్థితులే నెలకొని ఉన్నాయి. వైద్యుడు అందుబాటులోకి వచ్చే లోపే ప్రాణాలు కోల్పోతున్న పేషెంట్ల సంఖ్య తక్కువేమీ కాదు.

ఇక డబ్బుగల వారికి జబ్బు చేసినా ప్రైవేటు ఆసుపత్రులలో ఎంత ఖర్చు చేసయినా తగిన వైద్యం పొందగలుగుతున్నారు. ఈ మధ్యనే ఒక బడా కార్పొరేట్ ఆసుపత్రి తన ఆదాయం ప్రతి రోగికి తలసరిన 9 శాతం పెరిగి సుమారు ల డెబ్బై వేల రూపాయలకు పైగా గిట్టుబాటు అవుతున్నదని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో రెండవ త్రైమాసిక ఆర్జన వివరాలు ఆ కార్పొరేట్ ఆసుపత్రిలో పెట్టుబడులు పెట్టిన వాటాదారులకు వీనుల విందుగా ఉండి ఉంటాయిగానీ మనకు తీవ్ర ఆందోళన కలిగిస్తాయి. ప్రజారోగ్య సంరక్షణ పట్ల నాకు ఉన్న అనురక్తి దృష్ట్యా×ప్రభుత్వం సార్వజనీన ప్రజారోగ్య సంరక్షణ కోసం కేవలం మాటలకే పరిమితమైతే సరిపోదనిపిస్తుంది. ఈ విశాల భూభాగంలో నివసించే ప్రతి పౌరుడికీ కావాల్సిన సకల వైద్య సేవలు సులువుగా అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రభుత్వం సుధృడమైన కృషి చేపట్టాలి. ఆరోగ్యవంతమైన జనాభా దేశానికి ఎనలేని పెట్టుబడి అని ప్రభుత్వం గ్రహించాలి. అంతేగాక ఆరోగ్యాన్ని మానవ హక్కుగా పరిగణించాలి. ఆ హక్కును పరిపుష్టం చేసే నైతిక లక్ష్యంతో, భౌగోళిక, ఆర్థిక అడ్డంకులను అధిగమించి పౌరులందరికీ సార్వజనీన వైద్య సౌకర్యం కల్పించేలా ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలి. ప్రభుత్వం కల్పించాల్సిన ఆరోగ్య సేవలు విస్తృతంగా ఉండాలి. రోగ నివారణ, రోగ నిర్ధారణ, తగిన సమయంలో తగిన వైద్యం అందేలా చూడడం, అవసరమైన మేరకు ఆసుపత్రిలో సంరక్షణ కల్పించడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం గురించి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యడం వంటి అంశాలన్నీ నెరవేర్చాలి. కఠోర వాస్తవాలు: క్రియాశీల, సమత్వ, సహానుభూతితో కూడిన×ఆర్థికంగా అందరికీ మెరుగైన×ఆరోగ్య వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చెయ్యడం మౌలికమైన అవసరమని గుర్తించాలి. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆర్థికంగా, మానవ వనరుల పరంగా అత్యంత పటిష్టంగా ఇంటింటికీ వైద్య సేవలు, అందించేంత శక్తివంతంగా ఉండాలి. వీటిని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలుగా, విశాల వేదికగా మలచడం ద్వారా అనేకానేక మానవాభివృద్ధి కార్యక్రమాలకు వీటినే మందుపీఠిన ఉండేలా రూపొందించవచ్చు. అయితే ప్రాథమిక ఆరోగ్య సేవలు విడిగా మనజాలవు. కొంత మందికి మరింత మెరుగైన వైద్యం అవసరం పడుతుంది. తీవ్రమైన, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు తగిన వైద్యం అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధంగా సెకండరీ లేదా ప్రాంతీయ వైద్య సేవలు కూడా అందుబాటులోకి తీసుకురావాలి.




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 'రిఫరల్' కేంద్రాలుగా పని చెయ్యాలి. అవసరమైన వారికి మెరుగైన, అధునాతన వైద్య సేవలు అందేలా చూడడంతో పాటు ఆసుపత్రి నుండి తిరిగి ఇంటికి వచ్చేశాక కూడా వైద్య పర్యవేక్షణ కొనసాగేలా చూడాలి. ఇదీ ఆదర్శవంతమైన ఆరోగ్య వ్యవస్థ నమూనా. కాని ప్రస్తుతం మన ఆరోగ్య వ్యవస్థ ఈ నమూనాకు అత్యంత దూరంలో ఉందనేది కఠోర వాస్తవం. మన దేశంలో గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య సేవలు అస్తుబిస్తుగా ఉన్నాయి. గిరిజన గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవల అందుబాటు చాలా బలహీనంగా ఉన్నది. ఇక 'జాతీయ ఆరోగ్య కార్యక్రమం'లో తమ స్థానం ఏమిటో తెలియని అయోమయ స్థితిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఈ నేషనల్ హెల్త్ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులలో కోతలు పడుతున్నకొద్దీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ డోలాయమాన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. గత డిసెంబర్‌లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ప్రతి 2000 మంది జనాభాకు 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' నెలకొల్పుతామంటూ చేసిన ప్రకటన మూలంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం అవుతాయనే ఆశ చిగురించే అవకాశముంది. వివిధ రా(ష్ట్రాలలో ఇప్పటికే ఈ ఆరోగ్య మందిరాలను నెలకొల్పారుగానీ సెకండరీ/ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలతో వీటిని పూర్తి స్థాయిలో అనుసంధానం చెయ్యలేదు. అలాగే 'రిఫరల్ వ్యవస్థ కూడా చాలా బలహీనంగా ఉన్నది.

ఇక ప్రభుత్వ ప్రాయోజిత హెల్త్ ఇన్సూరెన్స్ పథకం 'ప్రధానమంత్రి జన ఆయుష్ యోజన' (పిఎం.జె.ఎ.వై) ఆసుపత్రిలో 'ఇన్-పేషెంట్' ఖర్చులకు పూచీ పడుతుంది కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యసేవల ఖర్చులను 'కవర్' చేయడం లేదు. ప్రభుత్వ ప్రాయోజిత ఇన్సూరెన్స్ పథకాలేవీ 'అవుట్ పేషెంట్' చికిత్సకయ్యే ఖర్చులను భరించడం లేదు. వాస్తవానికి 'అవుట్ పేషెంట్' వైద్యానికి అయ్యే ఖర్చులో 60 నుండి 70 శాతం ఖర్చులు పరీక్షలు చేయించుకోవడానికి, మందులు కొనడానికే అవుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు అవసరమైన తక్షణ వైద్య సేవలు అందించడంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యం అవసరమైన వారిని మాత్రమే సెకండరీ/ప్రాంతీయ ఆసుపత్రుల కు 'రిఫర్' చేసే పటిష్ట వ్యవస్థగా కూడా పనిచేయాలి. చాలా దేశాల్లో రిఫరల్ వ్యవస్థను అనివార్యం చేశారు. తద్వారా సెకండరీ/ప్రాంతీయ ఆసుపత్రుల మీద ఒత్తిడి తగ్గుతుంది.

ఆరోగ్య సేవల ప్రైవేటీకరణతో తలెత్తే సమస్యలు: మన దేశంలో ప్రైవేటు వైద్యరంగ విస్తృతి చాలా ఎక్కువ. కాబట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 'రిఫరల్' వ్యవస్థగా క్రియాశీలంగా పని చేయడంలో కూడా ఇబ్బందులు తలెత్తవచ్చు. ప్రభుత్వ రంగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జిల్లా ఆసుపత్రి లేదా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలోని స్పెషలిస్టు డాక్టర్ల నుండి టెలీ వైద్య సలహాలు, సేవలు పొందే వ్యవస్థను అభివృద్ధి చేయాలి.

అయితే ప్రైవేటు కార్పొరేట్ వైద్యరంగ విస్తృతి మూలంగా, ప్రాథమిక ఆరోగ్య రంగ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం మూలంగా, వైద్య వృత్తిలో నిపుణులు, నిపుణులు కానివారు కూడా ఉండడం వల్లనా చాలా చిక్కులు ఎదురవుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య రంగంలోకి కార్పొరేట్ ప్రైవేటు రంగం కాలుపెడితే 'రిఫరల్' వ్యవస్థ ఆసుపత్రులకు లబ్ధి చేకూర్చే సాధనంగా మారుతుంది.

కార్పొరేట్ ఆసుపత్రులు ప్రధానంగా నగరాలు, పెద్ద పట్టణాల్లో కేంద్రీకృతమై ఉన్నాయి. ఇవి అత్యంత ఆధునిక వైద్య సేవలు అందిస్తాయి. కానీ దానికి అయ్యే ఖర్చులు భారీగా ఉంటాయి.

ప్రభుత్వం దేశవ్యాప్తంగా 'ఎయిమ్స్' వైద్య సంస్థలను నెలకొల్పడం ద్వారా 'ప్రాంతీయ' వైద్య సేవలను ప్రభుత్వ రంగంలో ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ప్రైవేటు యాజమాన్య కాలేజీ ఆసుపత్రులు కూడా ఈ సేవలు అందించవచ్చు. అయితే సెకండరీ వైద్యసేవల రంగం ఇప్పటికీ బలహీనంగా ఉంది కాబట్టి తక్షణమే జిల్లా ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలి.అటు కేంద్ర ప్రభుత్వంగానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలుగానీ జిల్లా ఆసుపత్రులను బలోపేతం చేయడానికి తగిన నిధులు కేటాయించకపోగా ఇందులో వివిధ సేవలను అవుట్‌సోర్స్ చేయడం లేదా ప్రైవేటు రంగం మౌలిక సౌకర్యాల పెంపుదలకు పెట్టుబడులు పెడితే యాజమాన్య నిర్వహణను వాటికి అప్పచెప్పడం కొనసాగుతుంది. దీనిమూలంగా సార్వజనీన ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించాలన్న లక్ష్యం, దీనితో అనుసంధానించి అందించాల్సిన సెకండరీ, ప్రాంతీయ వైద్యసేవలు ప్రజలకు అందుబాటులోకి రాకుండా పోతున్నాయి.

జిల్లా ఆసుపత్రుల్లో రేడియాలజీ, లేబొరేటరీ సేవలు అందించడానికి తగిన యంత్రాంగం, సాంకేతిక సిబ్బంది కొరత వల్ల వీటిని ఇప్పటికే చాలా రా(ష్ట్రాల్లో ప్రైవేటు రంగానికి అప్పచెప్పారు. అలాగే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు వైద్య కళాశాలల స్థాపనకు అనువుగా జిల్లా ఆసుపత్రులను ఆయా కాలేజీలకు అప్పజెప్పాలనే ఆలోచనలో ఉన్నాయి. జిల్లా ఆసుపత్రుల్లో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించకపోవడం మూలంగా ఈ దుస్థితి నెలకొన్నది. ప్రజారంగ ఆరోగ్య సేవలను ఏకీకృతం చెయ్యడం పట్ల విముఖత, ప్రైవేటు రంగం పట్ల ఉన్న మోజు మూలంగా

ఈ ధోరణులు తలెత్తుతున్నాయి. ఇక్కడ మన గమనంలో ఉండాల్సిన ముఖ్యాంశం ఏమిటంటే ప్రైవేటు వైద్య రంగం ప్రధాన లక్ష్యం లాభార్జన మాత్రమే. కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రైవేటు వైద్య రంగం అసలు రంగు బయట పడింది. కోవిడ్ వ్యాక్సిన్లలో కూడా ఈ రంగం వాటా కేవలం 2 శాతమే. ప్రభుత్వమే వ్యాక్సిన్లు సరఫరా చేసినా ప్రజలకు సేవలు అందించడంలో మాత్రం ప్రైవేటు రంగం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించింది.

క్షేత్ర స్థాయి వాస్తవాలు ఇవీ. ప్రభుత్వ రంగ వైద్య సేవలు అందుబాటు నానాటికీ క్షీణిస్తుంటే ప్రైవేటురంగం విపరీతంగా ఆదాయాలు పోగేసుకుంటున్నది. కేంద్ర ప్రభుత్వం వైద్య విద్య, ఆరోగ్య సంరక్షణను అల్లోపతి, ఆయుర్వేద వైద్యాల జమిలి తరహాలో ఏకీకృతం చెయ్యాలని యోచిస్తుంది.ఈ నేపథ్యంలో ప్రైవేటు రంగం జిల్లా ఆసుపత్రుల నిర్వహణను ఏమేరకు చేపడుతుందనేది సందేహమే. జిల్లా ఆసుపత్రులను బలోపేతం చేసి వాటికి అనుబంధంగా నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను స్థాపించడమే సరైన పరిష్కారం అవుతుంది.జిల్లా ఆసుపత్రులను, వైద్య విద్యను ప్రైవేటీకరించడం మూలంగా సార్వజనీన ఆరోగ్య సేవలను అందజేయాలన్న లక్ష్యం దెబ్బతినిపోతుంది. మిశ్రమ ఆరోగ్య వ్యవస్థలో ప్రభుత్వం ప్రైవేటురంగ సేవలను కూడా యాథాశక్తి వినియోగించుకోవాలి గానీ సార్వజనీన ఆరోగ్య సంరక్షణ పట్ల తనకున్న బాధ్యతను వదిలించుకోవాలని చూడకూడదు. చివరిగా, మనం జపాన్ ను కూడా వెనక్కినెట్టి ప్రపంచంలోనే నాల్గవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని చెప్పుకుంటున్న నేపథ్యంలో ఆరోగ్యకర భారతదేశం అన్న ఆకాంక్షను సాకారం చేసుకోవాలే తప్ప ఆ బాధ్యతను వదిలించుకోవాలని చూడకూడదు. ప్రభుత్వం మనసుపెట్టి చిత్తశుద్ధితో వ్యవహరిస్తే మన ఆరోగ్య వ్యవస్థను చూసి కెనడా కూడా అసూయపడేలా చూడవచ్చు. గుండె వైద్య నిపుణుడిగా నేను చెప్పే మాటలు అక్షర సత్యాలు.

# చెత్తను వేయకుండా సూపర్ ప్లాన్

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నివారించేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకారంతో దీనినిఅమలు చేస్తోంది. చెత్త వేసే ప్రదేశాలను శుభ్రపరి చి.. దేవుడి ఫోటోలు, మొక్కల కుండీలు, ముగ్గులు ఏర్పాటుచేస్తున్నారు. దీని ద్వారా ఆ ప్రదేశంలో మరోసారి చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని ప్రదేశాల్లో ఇది మంచి ఫలితాలు ఇవ్వటంతో త్వరలోనే విశాఖ నగరం మొత్తం అనుసరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.వీధుల్లో నడిచివెళ్లేటప్పుడూ.. కొన్నిసార్లు గోడలపై గమనించే ఉంటారు.. ఇక్కడ మూత్రం పోసిన వాడు గాడిద. ఇక్కడ చెత్త వేస్తే శిక్షార్హం.. అంటూ కొటేషన్లు, హెచ్చరిక బోర్డులు గమనించే ఉంటారు. ఎవరెన్ని కొటేషన్లు రాసినా.. అధికారులు ఎన్ని హెచ్చరికలు చేసినాకొంతమంది మాత్రం పద్ధతి మార్చుకోరు. పరిశుభ్రతతో పనిలేదు.. అధికారులహెచ్చరికలతో అస్సలు అవసరం లేదు..తమ పంథా తమ దే..తమ పని తమదే. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు..చెత్త వేస్తూ ఉంటారు. ప్రభుత్వం ఇంటింటికీ చెత్త సేకరణ జరుపుతున్నా.. చెత్త కుండీలు ఏర్పాటు చేసినా క డా ఇలాంటి వారిలో మార్పులు ఆశించడం అత్యాశే అవుతోంది. కాలనీలలోని ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, చెత్తను పారబోస్తూ అపరిశుభ్ర వాతావరణానికి కారణమ వుతున్నారు. అలాంటి చోట్ల అధికారులు బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి వారిలో ఎలాంటి మార్పూ లేదు.దీంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొ రేషన్ (జీవీఎంసీ) ఓ సరికొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకా రంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని




అమలు చేస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోంది. ఎక్కడైతే వ్యర్థాలను పారేస్తున్నారో అలాంటి ప్రదేశాలను గుర్తించి.. ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంచేస్తున్నారు. ఆ తర్వాత దేవుడి ఫోటోలు పెట్టి.. ముగ్గులు వేస్తున్నారు. మరికొన్ని చోట్ల కుండీలలో మొక్కలు ఉంచుతున్నారు. ప్రయోగాత్మకంగా కొన్నిచోట్ల ఈ పద్ధతి అనుసరించగా సత్ఫలితాలు వచ్చాయి. అ ందుకే విశాఖపట్నం నగరం మొత్తం ఈ విధానం అనుసరించాల నిజీవీఎంసీ ఆలోచనలు చేస్తోంది. దేవుడి ఫోటోలు పెట్టడం, ము గ్గులు పెట్టటంతో చెత్త వేసేవారిలో మార్పు వస్తోంది. తమ చర్యలను విరమించుకుంటున్నారు. దీంతో విశాఖపట్నం మొత్తం ఈకార్యక్రమం అమలు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వవార్డులో ఉన్న ఎంవీపీ కాలనీ సెక్టార్9లో ఇటీవల జీవీఎంసీ ఈ కార్యక్రమం నిర్వహించింది.

# 2వేల 200 కిలోమీటర్లకు గ్రేటర్ హైదరాబాద్




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్‌ఎంసీని విస్తరించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఓఆర్ఆర్‌ను (ఔటర్‌రింగ్ రోడ్) ఆనుకుని ఉన్న 27అర్బన్ లోకల్ బాడీలను (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా తెలంగాణ మునిసిపల్ యాక్ట్, జీహెచ్‌ఎంసీ యాక్ట్‌ను సవరణ చేయడానికి మంత్రివర్గంఆమోదం తెలిపింది. అంతేకాకుండా రాష్ట్రంలో మరో కొత్తడిస్కం (మూడోది) ఏర్పాటునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త డిస్కం పరిధిలోకి ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్స్ వస్తాయన్నారు.ఇక, ప్రతి కార్పొరేటర్ డివిజన్ కు రూ.2కోట్ల విడుదలకు కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అటు 27 మున్సిపాలిటీ లు, కార్పొరేషన్లు ఉఊఓఅ లో కలిపుతూ ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయం జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ ముందు పెట్టారు మేయర్. 2 కోట్ల వరకు పనులకు నిధులు మంజూరు చేయడం మంచి నిర్ణయం అని కార్పొరేటర్లు అన్నారు.2007 వరకు ఓఅఊ 173 చదరపు కిలోమీటర్లు ఉండేది. 2009కి ముందు 100 డివిజన్లు, 2009 తర్వాత 150 డివిజన్లు వచ్చాయి. 625 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించింది. ఇప్పుడు జీహెచ్‌ఎంసీ భారీగా విస్తరించనుంది. ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరిస్తే 2వేల 200 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరణ జరిగే అవకాశం ఉంది. దీంతో ఉఊఓఅలో డివిజన్లు భారీగా పెరగనున్నాయి.పెద్ద అంబర్‌పేట్,జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల,తుక్కుగూడ, మేడ్చల్,నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్. ఈ విలీనం ద్వారా జీహెచ్‌ఎంసీ పరిధి, జనాభా భారీగా విస్తరించనుంది.ఇక రాష్ట్రంలో మూడో డిస్కం (విద్యుత్ పంపిణీ సంస్థ) ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్‌పై ఉన్న రూ. 59,671 కోట్ల నష్టాల భారాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రస్తుత డిస్కంల పరిధిలో ఉండగా.. మిషన్ భగీరథ, మెట్రో వాటర్ బోర్డులకు సంబంధించిన విద్యుత్ సరఫరాను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురానున్నారు.

# కన్నీరు తెప్పిస్తున్న రొయ్యలు



**ఏలూరు,తెలంగాణ దిశ :** ఇన్నాళ్లు కాసుల వర్షం కురిపించిన రొయ్యల పెంపకం నేడు కన్నీరు తెప్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో రొయ్యల పెంపకం దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంతో పాటు మరొక వైపు రొయ్యల పెంపకం ఖర్చులు విపరీతంగా పెరిగి పోవడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలకు మాత్రం వారి సమస్యలు పట్టడం లేదు. ఎగుమతులు ప్రస్తుతం పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నాయి. అమెరికా, యూరప్ దేశాలు రొయ్యలపై ఎక్కువ పన్నులు వేసేయడంతో చాలా ఆర్డర్లు రద్దయిపోయాయి. ఈ కారణంగా రాష్ట్రానికి దాదాపు ఇరవై ఐదు కోట్ల రూపాయల మేరకు నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు.రొయ్యల పెంపకంలో వినియోగించే ఫీడో, వినియోగించే మందులు, విద్యుత్తు ఛార్జీలతో ఖర్చు తడిసి మోపెడవుతుంది. తీరా రొయ్యల పంట చేతికి వచ్చేసరికి గిట్టుబాటు ధర లభించడం లేదు. గత కొన్ని రోజులుగా ఎగుమతులు నిలిచిపోయాయి. ఆంధ్రప్రదేశ్ లో ఉత్పత్తి అయ్యే రొయ్యలకు విదేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉండేది. కానీ అన్ని దేశాలు రొయ్యల ఎగుమతులపై పన్నులు పెంచడంతో దిగుమతులపై ప్రభావం పడింది. దీంతో దేశీయ మార్కెట్ లో రొయ్యలను విక్రయిస్తుండటంతో ధరలు కిందకు పడిపోయాయి.రొయ్యలు ధరలు భారీగా పడిపోవడంతో పెట్టుబడులు తిరిగి రావడం లేదని రైతులు వాపోతున్నారు. కొంతమంది రైతులు అప్పుల్లో క రుకుపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో రొయ్య పిల్లలను సరఫరా చేసే హాచరీస్, ప్రాసెసింగ్ యూనిట్లు క డా తమ ఉత్పత్తులను తగ్గించుకున్నాయి. రొయ్యల కు డిమాండ్ తగ్గిపోవడంతో ఆ ప్రభావం రవాణా, పోర్టు వంటి వాటిపై క డా పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని, రొయ్యలకు సరైన గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైతులకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వాలని, ఫీడ్, మందులు సబ్సిడీ ప్రాతిపదికన అందించాలని కోరుతున్నారు.

## హస్తినపై మనస్సులో..

# అమరావతిలో తనువు

**ఏలూరు,తెలంగాణ దిశ :** డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎమ్మెల్యే పదవి పట్ల సంతృప్తిగా లేరు. ఆయన చూపంతా హస్తినపైనే ఉంది. గత ఎన్నికల సమయంలో రఘురామ కృష్ణరాజు నరసాపురం పార్లమెంటు టిక్కెట్ కోసం చివర వరక ప్రయత్నించారు. అయితే అది బీజేపీ కోటాలోకి వెళ్లిపోవడంతో ఆయనకు ఎక్కడో ఒకచోట స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉండి శాసనసభ నుంచి టీడీపీ పోటీ చేయించింది. గెలిచిన తర్వాత డిప్యూటీ స్పీకర్ పదవిని అప్పగించింది. కేబినెట్ ర్యాంకు పదవి అయినప్పటికీ ఆయన మనసంతా ఢిల్లీపైనే ఉంది. వచ్చే ఎన్నికల నాటికి తాను పార్లమె ంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లే కనపడుతుంది. ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు క డా ఇలాగే ఉంటున్నాయి.ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు క డా ఇలాగే ఉంటున్నాయి. అయితే అప్పటికే ఉండి నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మంతెన రామరాజు ను ఒప్పించి రఘురామ కృష్ణరాజుకు టీడీపీ నాయక త్వం ఆ సీటును కేటాయించింది. మంతెన రామరాజుకు నామినే టెడ్ పోస్టు ఇచ్చింది. ఆయనను ఏపీఐఐసీ ఛైర్మన్ గా నియమించింది. అయితే అక్కడ జనసేన లో క డా కొంత అసంతృప్తి కనపడుతుంది. ఉండి నియోజకవర్గం తమకు కావాలని గత ఎన్నికల్లోనే జనసేన గట్టిగా పోరాడింది. అయితే రఘురామ కృష్ణరాజు కోసమే కాకుండా,టీడీపీ సిట్టింగ్ సీటు కావడంతో జనసేకు ఇవ్వలేదు. పదవి దక్కకపోవడంతో ఆయన అసంతృప్తిగా ఉన్నారని సమాచారం. నాగరాజు శెట్టి బలిజ సామాజికవర్గం నేత కావడంతో ఆయన తన అసంతృప్తిని సన్నిహితుల ముందు వెళ్లగక్కుతున్నారట.మరొకవైపు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మాత్రం వచ్చే ఎన్నికల్లో ఉండి నుంచి పోటీ చేయడానికి పెద్దగా ఇష్టపడటం లేదు. రఘురామ కృష్ణరాజుకు రాష్ట్ర రాజకీయాల క ంటే ఢిల్లీలో ఉండటమే ఎక్కువగా ఇష్టపడతారు.

## ప్రెగ్నెన్సీ పుకార్లపై అవికా గోర్ ఫైర్..

# నిజం ఇదే అంటూ క్లారిటీ ఇచ్చిన నటి



సోషల్ మీడియాలో తన గురించి వైరల్ అవుతున్న ప్రెగ్నెన్సీ వార్తలపై నటి అవికా గోర్ గట్టిగా స్పందించింది. ఎలాంటి ఆధారం లేకుండా తన వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారాలు చేయడంపై ఆమె అసహనం వ్యక్తం చేసింది. నెటిజన్లలో చక్కర్లు కొడుతు న్న ఈ రూమర్స్‌లో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేసిన అవికా, ఇలాంటి నిరాధార వార్తలను నమ్మవద్దని అభిమానులను కోరింది. ఈ సందర్భంగా అవికా మాట్లాడుతూ, "నా గురించి వస్తున్న ప్రెగ్నెన్సీ రూమర్స్ అన్నీ పూర్తిగా ఫేక్. అలాంటిదేమీ జరగలేదు. దయచేసి అబద్ధపు వార్తలను నమ్మకండి" అంటూ స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది.

అయితే అదే సమయంలో ఆమె మరో ఆసక్తికర వ్యాఖ్య చేసింది. "ఇంకో నిజమైన వార్త మాత్రం ఉ ంది. అది ఏంటో త్వరలోనే అందరితో పంచుకుంటాం" అని చెప్పడంతో, ఆమె నుంచి రాబోయే గుడ్ న్యూస్ ఏంటన్న ఆసక్తి ఒక్కసారిగా పెరిగింది. ఈ కామెంట్స్‌తో సోషల్ మీడియాలో మరోసారి చర్చ మొదలైంది. టెలివిజన్ రంగం నుంచి సినిమా ఇండస్ట్రీకి విజయవంతంగా అడుగుపెట్టిన అవికా గోర్, తన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇటీవల ఆమె వ్యక్తిగత జీవితం కూడా వార్తల్లో నిలుస్తోంది. 2025లో తన దీర్ఘకాల బాయ్‌ఫ్రెండ్ మిలింద్ చాంద్వానితో అవికా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లో ఒక స్నేహితుడి పార్టీ సందర్భంగా పరిచయం అయిన వీరి స్నేహం క్రమంగా ప్రేమగా మారింది. జూన్ 2025లో నిశ్చితార్థం చేసుకున్న ఈ జంట, ఆ తర్వాత తమ బంధాన్ని మరింత బలపర్చుకుంది. ఇద్దరూ కలిసి 'పతి పత్నీ ఔర్ పంగా' అనే షోలో పాల్గొనడం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది.

ఆ షో సెట్స్‌లోనే వీరు వివాహం చేసుకోవడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీసింది. పెళ్లి తర్వాత కూడా అవికా తన కెరీర్‌పై పూర్తి దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రెగ్నెన్సీ పుకార్లకు ఫుల్ స్టాప్ పెట్టిన అవికా, తాను త్వరలో చెప్పబోయే మరో నిజమైన వార్త ఏమిటన్న దానిపై అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఆ గుడ్ న్యూస్ ప్రొఫెషనల్ జీవితానికి సంబంధించినదా? లేక వ్యక్తిగత జీవితానికి సంబంధించినదా? అన్నది తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

# కమిటీ కుర్రోళ్ళు డైరెక్టర్‌తో మెగా ప్రిన్స్ సినిమా..?







మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రస్తుతం మంచి హిట్ కోసం కష్టపడుతున్నారు. ఇందులో భాగంగా ఆయన నటిస్తున్న లేటెస్ట్ హారర్ కామెడీ జానర్ ఎంటర్టైనర్ మూవీ 'కొరియన్ కనకరాజు'.

మేర్లపాకగాం తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో యంగ్ బ్యూటీ రీతికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే, సీనియర్ నటి తులసి, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంస్థలు భారీ స్థాయిలో సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మ్యూజిక్ లెజెండ్ తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వచ్చిన 'తొలిప్రేమ' మంచి మ్యూజి కల్ హిట్‌గా నిలిచింది. దీంతో ఈ మూవీపై భారీ హైప్ క్రియేట్ అవుతోంది.ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా సాగుతు ండగా... ఈ స మ్మర్‌కు సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్ ఖాతాలో సరైన హిట్ పడలేదు. ఈ మూవీతోనైనా మంచి హిట్ కొట్టాలని అంతా భావిస్తున్నారు. ఈ క్రమంలో మరో న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతోంది, వివరాల్లోకి వెళితే.. కొరియన్ కనకరాజు సినిమా పూర్తయిన తర్వాత నిహారిక నిర్మాణంలో సినిమా చేసే

అవకాశాలు ఉన్నాయి. వరుణ్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసిన నిహారిక మొదట వెబ్ సిరీస్‌లు ప్రొడ్యూస్ చేశారు. 'కమిటీ కుర్రాళ్లు' సినిమాతో వెండితెరపైకి నిర్మాతగా అడుగుపెట్టారు. అది మంచి విజయం సాధించింది.

# అందుకే ఆ సినిమా ఒప్పుకున్నా..




జయాపజయాల సంగతి అటుంచితే.. మంచి నటిగా మాత్రం గుర్తింపు తెచ్చుకుంది శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అతికొద్ది సమయంలోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నది ఈ భామ. ఈ మధ్యకాలంలో విడుదలైన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీకీ తులసీ కుమారి సినిమాలు అనుకున్నంతగా ఆడకపోయినా.. జాన్వీకి మాత్రం మంచి పేరే తెచ్చిపెట్టాయి. రీసెంట్‌గా కరణ్ జోహార్ నిర్మిస్తున్న ఓ యాక్షన్ డ్రామాలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది జాన్వీ. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో నటించేందుకు తానెందుకుఒప్పుకున్నానో తెలుపుతూ 'కేవలం రొమాంటిక్ పాత్రలే కాదు, ఏజానర్ సినిమాలైనాచేయగలనని నిరూపించుకోడానికే ఈ సినిమాకుసైన్ చేశాను. ఇది యాక్షన్,రివైంజ్, ఇంటెన్స్ డ్రామా. ఇందులో నాది స్ట్రాంగ్ క్యారెక్టర్. ఎనర్జీ, ఎమోషన్, మరింత బలంగా చూపించే అవకాశం ఈ పాత్రలో ఉన్నది' అని జాన్వీ తెలిపింది.

# హీరోయిన్ కాకుంటే రాశీ ఖన్నా ఏమయ్యేదో తెలుసా..!




ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్నరాశీ ఖన్నాకి సంబంధించిన ఆసక్తికర విషయం నెట్టింట వైరల్ అవుతుంది.నటన అనేది తన గోల్ కాదని, ఐఏఎస్ ఆఫీసర్ కావాలనిఎన్నో కలలు కన్నానని చెప్పుకొచ్చింది. చదువులో ఎప్పుడూ ముందు వరుసలో నిలిచిన ఈ ఢిల్లీ అమ్మాయి, జీవితంలో టర్నింగ్ పాయింట్స్ గురించి ఊహించలేదు. 1990 నవంబర్ 30న ఢిల్లీలో జన్మించిన రాశి ఖన్నా, చిన్నప్పటి నుంచే పాఠశాలలో టాపర్‌గా నిలిచేది. ఢిల్లీ యూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటరేచర్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసింది.డిగ్రీ చదువుతున్న సమయంలోనే కొంతకాలం అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీ కోసంకాపీ రైటింగ్ కూడా చేసింది. అదే సమయంలో ఐఏఎస్ కావా లన్న స్వప్నాన్ని గుండెల్లో పెట్టుకుని ముందుకు సాగింది. కానీ జీవితంలో ఊహించని మలుపులతో నటన వైపు వచ్చేసింది. డిగ్రీ చదువుతున్న సమయంలోనే మోడలిం గ్ అవకాశాలు వచ్చిన రాశి, తక్కువ సమయంలోనే వెండితెరపై అడుగుపెట్టింది. 2013లో సుజిత్ సర్కార్ దర్శకత్వంలో వచ్చిన 'మద్రాస్ కేఫ్' ద్వారా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో జాన్ అబ్రహం భార్యగా నటించిన ఈమెను ప్రేక్షకులు గుర్తుపెట్టుకున్నారు. 2014లో నాగశౌర్యతో కలిసి నటించిన 'ఊహలు గుసగుస లాడే' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది రాశి ఖన్నా. ఆతర్వాత 'మనమ్','తొలిప్రేమ', 'వెంకీమామ', 'ప్రతిరోజూ పండగే', 'సర్దార్','థాంక్యూ' వంటి చిత్రాల్లోనటించి క్లాస్ అండ్ మాస్ ప్రేక్షకు ల మన్ననలు పొందింది. ఐఏఎస్ ఆఫీసర్ అవ్వాలన్న కలను పక్కన పెట్టి, ఇప్పుడు ఒక్కో చిత్రానికి కోటికి పైగా పారితోషికం తీసుకుంటున్న రాశి ఖన్నా,తమిళ్, హిందీ ఇండస్ట్రీలలో కూడా తన స్థానాన్ని కల్పిం చుకుంది. ఇటీవల పవన్ బర్త్‌డే సందర్భంగా షూటింగ్ సెట్స్‌లో నుంచి ఒక ఫోటో లీక్ చేసి ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇచ్చింది. మొత్తానికి రాశీ ఖన్నా డ్రీమ్ గోల్ చాలా పెద్దదే అని తెలు సుకొని ఫ్యాన్స్ అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# ఎట్టకేలకు అసలు విషయం బయటపెట్టిన సింగర్



బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ మళ్ళీ వార్తల్లో నిలిచింది. ఈసారి తన సినిమాల కంటే వ్యక్తిగత విషయాల వల్లనే నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. టైగర్ ష్రాఫ్‌తో లాంగ్ రిలేషన్‌షిప్‌కు బ్రేక్ పడిన తర్వాత, ఈ భామ పంజాబీ పాప్ సింగర్ తల్విందర్ సింగ్‌తో ప్రేమలో ఉందంటూ గత కొన్ని రోజులుగా బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. కృతి సనన్ సోదరి నుపుర్ సనన్ పెళ్లి వేడుకల్లో దిశా, తల్విందర్ జంటగా సందడి చేయడంతో ఈ పుకార్లు షికారు చేశాయి. వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో, దిశా కొత్త ప్రియుడు ఇతడేనంటూ నెటిజన్లు ఫిక్స్ అయిపోయారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తల్విందర్ సింగ్ (ఎజీశ్రీలితినిటవతీ ాతినిణష్ర)ఈ వార్తలపై ఘాటుగానే స్పందించాడు. "మాపై ఇంత త్వరగా అందరి దృష్టి పడుతుందని ఊహించలేదు. మేం ఒకరినొకరు పరిచయమై కొద్ది కాలమే అవుతోంది. ప్రస్తుతం ఒకరి గురించి ఒకరం తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నాం. ఇలాంటి పుకార్ల వల్ల వచ్చే ఒత్తిడిని మేం కోరుకోవడం లేదు. మా మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమే. దయచేసి తప్పుడు వార్తలు ప్రచారం చేయకండి" అని తల్విందర్ స్పష్టం చేశాడు.అయితే, ఇంటర్వ్యూ చివరలో యాంకర్ అడిగిన ఓ ప్రశ్నకు తల్విందర్ ఇచ్చిన సమాధానం ఇప్పుడు మరింత ఆసక్తికరంగా మారింది. "మీకు ప్రేమపై నమ్మకం ఉందా?" అని అడగ్గా.. "నేను ప్రతిరోజూ ప్రేమిస్తూనే ఉంటాను, ఇప్పుడు కూడా ప్రేమిస్తున్నాను" అంటూ నవ్వుతూ బదులిచ్చాడు. దీంతో అతను దిశాను ఉద్దేశించే ఈ కామెంట్స్ చేశాడా? అనే చర్చ మళ్ళీ మొదలైంది. కొంతమంది ట్విస్ట్ అదిరిపోయిందని అంటున్నారు.

# మళ్లీ సినిమాలు చేస్తా: ఇలియానా..



గోవా బ్యూటీ ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది.

ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి ఇవన్నీ నాకు చాలా ఇష్టం.నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు.

అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215